

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

**ఢిల్లీ దంచేసింది**



సంపుటి : 14 | సంచిక : 122 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 02-05-2026 | పేజీలు :12 | వెల :03/-


# పేదల దేవుడు సీఎం చంద్రబాబు నాయుడు



- నంద్యాలలో ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.
- ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా ప్రతి నెల ఒకటవ తేదీననే అర్హులైన లబ్ధిదారులకు ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ పేదల దేవుడుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలుచారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
- నంద్యాల పట్టణం క్రాంతి నగర్ మోడల్ కాలనీ, రోజాకుంట అంజుమన్ వీధుల్లో శుక్రవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

నంద్యాల పట్టణం 39 వ వార్డు రోజాకుంట అంజుమన్ వీధిలో రాష్ట్ర న్యాయశాఖ, మైనారటి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారిలతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రాంతి నగర్ మోడల్ కాలనీలో పెన్షన్ లబ్ధిదారులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల కన్నా ముందగానే, ఒకటవ తేదీ ఆదివారం అయితే ఒక రోజు ముందుగానే ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు తాము అండగా ఉన్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా ఇస్తున్నారన్నారు. నంద్యాల జిల్లాలో ప్రతి నెల 1 వ తేదీన 2,11,468 మంది ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు రూ. 92 కోట్లు అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. గత ఐదేళ్ళ వైసీపీ జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీ విస్మరించి ఏటా రూ. 250ల ప్రకారం రూ. 1000 లు పెంచితే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులు, వితంతు, ఒంటరి మహిళలకు రెండు వేలు పెంచి రూ 4 వేలు, దివ్యాంగులకు నాలుగువేల రూపాయలు, పెంచి నెలకు రూ. 6 వేలు, ధీర్ఘకాలికి రోగులకు, 100 శాతం వికలాంగుల కు రూ. 10 వేలు, 15 వేలు పెంచి ప్రతి నెల ఒకటవ తేదీననే అర్హులైన లబ్ధిదారులు ఇళ్ల వద్దకే అధికారులు వచ్చి పంపిణీ చేయడం భారతదేశ చరిత్రలో మొట్టమొదటిదని ఆ ఘనత సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వంకు దక్కుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. క్రాంతి నగర్ మోడల్ కాలనీలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వెంట సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి



విశ్వనాథ్ రెడ్డి, వార్డు నాయకులు రామకృష్ణారెడ్డి, శ్రీనివాసయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ ధరల పెంపుపై రాహుల్ ఆగ్రహం

- దేశంలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర శుక్రవారం భారీగా పెరగడంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. త్వరలో పెట్రోల్, డీజిల్ వంతు వస్తుందని హెచ్చరించారు.
- ఎన్నికల తరువాత ధరాభారం పెరుగుతుందని తాను ముందే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది ఎలక్షన్ బిల్లు అని వ్యాఖ్యానించారు. ఎక్స్ వేదికగా ఈ మేరకు పోస్టు పెట్టారు.
- కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర మునుపెన్నడూ చూడని స్థాయిలో ఒక్కసారిగా పెరిగాయని రాహుల్ గాంధీ విమర్శించారు. ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకూ రూ.1380ల మేర ధర పెరిగిందని అన్నారు.

# సుప్రీం కోర్టుకు టీఎంసీ

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కౌటింగ్ విషయంలో ఈసీ తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ తృణమూల్ కాంగ్రెస్ సుప్రీంకోర్టును శుక్రవారం నాడు ఆశ్రయించింది. ఓట్ల కౌటింగ్ సమయంలో కౌంటింగ్ సూపర్‌వైజర్లుగా కేంద్ర ప్రభుత్వం, పీఎస్‌యూ ఉద్యోగులను మాత్రమే నియమిస్తున్నట్టు ఈసీ తేల్చిచెప్పింది.బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కౌటింగ్ మే 4న జరుగనుంది.టీఎంసీ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడాన్ని బెంగాల్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్ స్వాగతించారు.



# బెంగాల్‌లో 15 రీ-పోలింగ్

- పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో కొన్నిచోట్ల అవకతవకలు జరిగినట్టు వచ్చిన ఫిర్యాదులపై భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది.
- రెండు నియోజకవర్గాల్లోని 15 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని నిర్ణయించింది. మగ్రహత్ పశ్చిమ్ నియోజకవర్గంలోని 11, డైమండ్ హార్బర్ నియోజకవర్గంలోని 4 పోలింగ్ బూత్‌లలో మే 2న రీపోలింగ్ జరుపనున్నట్టు ప్రకటించింది.
- ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పోలింగ్ జరుగుతుందని ఎన్నికల సంఘం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.



# పతకం ఖాయం

**● థామస్ కప్ సెమీవీసకు భారత్**

ప్రతిష్టాత్మక థామస్ కప్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో మాజీ విజేత భారత పురుషల



జట్టు అదరగొట్టింది. పటిష్ట చైనీస్ తైపీని చిత్తుచేసిన మన బృందం సెమీఫైనల్‌కు. ప్రతిష్టాత్మక థామస్ కప్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో మాజీ విజేత భారత పురుషల జట్టు అదరగొట్టింది. పటిష్ట చైనీస్ తైపీని చిత్తుచేసిన మన బృందం సెమీఫైనల్‌కు దూసుకెళ్లి పతకాన్ని ఖరారు చేసుకొంది. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో లక్ష్యసేన్ సారథ్యంలోని భారత బృందం 3-0తో తైపీపై విజయం సాధించింది. గంటా 28 నిమిషాల పోరులో తొలి గేమ్ ఓడిన లక్ష్య.

# పోలవరంపై కీలక నిర్ణయం

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ నాడి పోలవరం ప్రాజెక్ట్‌పై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. 2027 జూన్ ౧ నాటికి పోలవరం పూర్తి చేయాలని నిర్ణయించింది.
- ఈ ప్రాజెక్ట్‌కు మరో రూ.3,300 కోట్ల నిధులు మంజూరు చేసేందుకు కేంద్రం అంగీకరించింది. ఇటీవల ఈ ప్రాజెక్ట్‌కు రూ.2,300 కోట్లు కేంద్రం విడుదల చేసిన సంగతి తెలిసిందే.
- వచ్చే సెప్టెంబర్ నాటికి మరో రూ.3,300 కోట్ల విడుదల చేసేందుకు కేంద్రం అంగీకరించినట్లు సమాచారం. కార్యాచరణపై కూడా ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది.
- శుక్రవారం న్యూఢిల్లీలో జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుతో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, జల వనరుల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావుతోపాటు పలువురు ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఇటీవల పోలవరం ప్రాజక్ట్, ముంపు ప్రాంతాల్లో కార్యదర్శి కాంతారావు పర్యటించారు..



## ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న 38వ వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్,బుడగజంగం కాలనీ, ఎస్పీవై రెడ్డి స్మార్ట్ సిటీ కాలనీ నందు రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్, రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎం డి.ఫయాజ్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి 38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతు రాష్ట్రం అంత కూడా గర్వించే విధంగా ప్రతినెల 1వ తేదిన పెన్షన్ పంపిణీ చేయడం ఎంతో గర్వించే విధంగా ఉంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు వడ్డే నాగేంద్ర మరియు సచివాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ముంగిటకే 'ఎన్టీఆర్ భరోసా': జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

మే మాసంలో జిల్లావ్యాప్తంగా రూ.103.90 కోట్ల పెన్షన్ల పంపిణీ

2.35 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుని ముంగిటకే వెళ్లి 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్లను అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. మే మాసానికి సంబంధించి జిల్లావ్యాప్తంగా 2,35,260 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.103.90 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పెన్షన్ల పంపిణీ శుక్రవారం కర్నూలు నగరంలోని లేబర్ కాలనీలో కలెక్టర్ స్వయంగా పర్యటించి లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ఎద్దుల లక్ష్మమ్మ, సిరివెళ్ల సుబ్బమ్మ, అయ్యపోగు మాదన్నలకు వృద్ధాప్య పెన్షన్లు, కృష్ణకు వైకల్య పెన్షన్, చింతలపల్లి పరమేశ్వరి మరియు గొల్ల లక్ష్మిలకు వితంతు పెన్షన్లను ఆమె పంపిణీ చేశారు. లబ్ధిదారులతో ఆత్మీయ సంభాషణ పెన్షన్ పంపిణీ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో ఆత్మీయంగా ముచ్చటించారు. "ఇంట్లో వారు మిమ్మల్ని ఎలా చూసుకుంటున్నారు? ఏవైనా సమస్యలు ఉన్నాయా?" అని ఆరా తీశారు. పెన్షన్ ప్రతి నెలా సరైన సమయానికి అందుతోందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆమె సూచించారు. పాల్గొన్న అధికారులు ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ పీడీ రమణారెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు మరియు ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మిక కర్షక ఐక్యతను చాటుదాం





140 సంవత్సరాల క్రితం వెట్టిచాకిరి మరియు కార్మిక అణిచివేతకు నిరసనగా కార్మికులు అందరూ ఐక్యమై పోరాడి 8 గంటల పనిని సాధించుకోవడం జరిగిందని, నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చి కార్మికుల నడ్డి విరుస్తుందని ఈ నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మిక ఐక్యతను మేడేస్ఫూర్తితో చాటి చెబుదామని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి లింగన్న, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి.విరారెడ్డి,ఐ రామాంజనేయులు,జే రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈరోజు ఆదోని మండలంలోని, పాండవగల్లు పెద్ద తుంబలం, గనేకల్లు హనవాళ్ గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించి ఇక్కడ జరిగిన సభల్లో వారు మాట్లాడారు మాట్లాడారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికులకు అన్యాయం చేసే లేబర్ కోడ్ లు అమలు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధపడటం సిగ్గుచేటు అన్నారు. రాబోయే కాలంలో లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కార్మిక కర్షక ఉద్యమాలు తీవ్రతరం చేద్దామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు భాష, పాండురంగ, హనుమంత్ రెడ్డి, ఆ గ్రామాల శాఖ కార్యదర్శిలు దస్తగిరి బాషా, అనీఫ్ భాష, గోవిందు, పార్టీ కార్యకర్తలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం -మంత్రి ఎన్ఎండి ఫరూక్





ఇంటింటికీ చేరుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు.

నంద్యాలలో భారీగా పెన్షన్ పంపిణీ - 2.11 లక్షల మందికి లబ్ధి.

రూ. 92 కోట్ల పెన్షన్లు విడుదల - ఉదయం నుంచే వేగవంతమైన పంపిణీ.

4,500 మంది సిబ్బందితో ఇంటింటికీ పెన్షన్లు - జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు అందించే విధంగా కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని 39వ వార్డు పరిధిలో అంజుమన్ స్ట్రీట్, రోజాకుంట ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరిలు కూడా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, ప్రజల సమగ్ర అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సమాజంలోని ప్రతి వర్గానికీ సంక్షేమ ఫలాలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, విధవలు వంటి అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, గౌరవప్రదంగా పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేయడం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేకతగా నిలిచిందని, ఈ విధానం వల్ల లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి వద్దకే సేవలు చేరుతున్నాయని మంత్రి వివరించారు. ప్రజల సంక్షేమం కోసం పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇక ముందు కూడా సంక్షేమ పథకాల అమలులో మరింత మెరుగుదల తీసుకువచ్చి, ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,11,468 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 92 కోట్ల పెన్షన్ మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ప్రతి నెలా 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచే పంపిణీ ప్రక్రియ ప్రారంభమై, మధ్యాహ్నం సమయానికి దాదాపు 97 శాతం పంపిణీ పూర్తవుతుందన్నారు. ఎవరైనా లబ్ధిదారులు పెన్షన్ పంపిణీ సమయంలో అందుబాటులో లేకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 1, 2, 3 తేదీల్లో కూడా పెన్షన్ల పంపిణీ కొనసాగుతుందని, మిగిలిన వారు రాబోయే రోజుల్లో తమ పెన్షన్లు పొందవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో సుమారు 4,500 మంది డిస్బర్స్‌మెంట్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తున్నారన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా, పారదర్శకంగా ఈ ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతోందన్నారు. నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి ఇంటికి సేవలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## మానవత్వం చాటుకున్న వైఎస్ఆర్సిపి నాయకులు

మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి స్ఫూర్తితో అంతక్రియలకు ఆర్థిక సాయం



ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని మండలం పెద్ద తుంబళం గ్రామం మానవత్వం చాటుకున్న వైఎస్ఆర్సిపి నాయకులు. మైనార్టీ కాలనీలో జెండే ఖాజా అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు కాంట్రాక్ట్ బసవరాజు వైయస్సార్సీపి కార్యకర్తలతో జెండే ఖజా పార్థ దేహానికి పూలమాలతో నివాళు లర్పించి. ఖజా కుటుంబాన్ని పరామర్శించి.మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి స్ఫూర్తితో జెండే ఖజా అంతక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వైయస్సార్సీపి నాయకులు మాట్లాడుతూ బాధితి కుటుంబానికి అండగా నిలవాలని కార్యకర్తలకు సూచించారు. స్థానిక గ్రామ ప్రజలు వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు బసవరాజు చేసిన సహాయాన్ని అభినందిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తావని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు హారన్, మహమ్మద్, కె చిన్న హనుమంత రెడ్డి, తాహర్, మంచాల్ గౌస్,అల్లప్ప, టి రామదాసు, కే రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనధికారిక నివాసాల తొలగింపుకు చర్యలు





**శ్రీశైలం జలవనరుల శాఖ క్వార్టర్స్ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సమీక్ష.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

శ్రీశైలం ప్రాంతంలోని జలవనరుల శాఖకు చెందిన క్వార్టర్స్ మరియు ఖాళీ స్థలాల్లో ఉన్న అనధికారిక ఆక్రమణలను చట్టపరంగా తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో శ్రీశైలం జలవనరుల శాఖ క్వార్టర్స్‌తో పాటు ఖాళీ స్థలాలపై జరిగిన ఆక్రమణలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, హైకోర్టు ఉత్తర్వుల మేరకు అనధికారికంగా నివాసం ఉంటున్న వారిని చట్టపరమైన విధానంలో, పారదర్శకంగా తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు. అదేవిధంగా, ఆక్రమణలపై పూర్తి స్థాయి సర్వే నిర్వహించి ఖచ్చితమైన వివరాలను సిద్ధం చేయాలని, సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వ భూములు మరియు క్వార్టర్స్‌ను ఆక్రమణల నుండి విముక్తి చేయడం ద్వారా వాటిని అసలు ప్రయోజనాలకు వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో రాము నాయక్, ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ, శ్రీశైలం డ్యాం ఎస్ఈ బాలచంద్రారెడ్డి, ల్యాండ్ సర్వే ఏడి శ్రీరామ్, శ్రీశైలం తహసీల్దార్ కె.వి. శ్రీనివాసులు తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల పెండింగ్ క్లెయిమ్స్ త్వరిత పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు





**మండలాల నుంచి క్లెయిమ్స్ సేకరణపై ప్రత్యేక దృష్టి.**
**ఐదు జాతీయ రహదారి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష.**
**క్లెయిమ్స్ పరిష్కారంతో పనులు వేగవంతం చేయాలి.**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో కొనసాగుతున్న జాతీయ రహదారి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ క్లెయిమ్స్‌ను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో జాతీయ రహదారుల క్లెయిమ్స్ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ రహదారుల అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగేందుకు పెండింగ్ క్లెయిమ్స్ క్లియర్ చేయడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. జిల్లాలో అమలు అవుతున్న ఐదు జాతీయ రహదారి ప్రాజెక్టులకు సంబంధించి ఇంకా పరిష్కారం పొందని క్లెయిమ్స్‌ను సంబంధిత మండల కార్యాలయాల నుండి వెంటనే సేకరించి పరిశీలనకు పంపించాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ముఖ్యంగా 340సి, 167కే ప్యాకేజీ-1, 4, అలాగే 340బి, 440 ప్రాజెక్టులకు సంబంధించిన క్లెయిమ్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో మొత్తం ఐదు జాతీయ రహదారి ప్రాజెక్టులు అమలులో ఉండగా, వాటి మొత్తం పొడవు 234.72 కిలోమీటర్లు, విస్తీర్ణం 1847.64 ఎకరాలుగా ఉందని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 212.28 కిలోమీటర్ల మేర భూసేకరణ, నిర్మాణ సంబంధిత అడ్డంకులు తొలగించబడినట్లు వెల్లడించారు. మిగిలిన భాగాల్లో కూడా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి పనులు నిరంతరాయంగా కొనసాగేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల అమలులో ఎలాంటి ఆలస్యం జరగకుండా ప్రతి దశలో సమన్వయం పెంచుకుని, ప్రజలకు న్యాయం జరిగేలా పారదర్శకంగా క్లెయిమ్స్ పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధికి జాతీయ రహదారులు కీలకమని, అందువల్ల అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, సూపరింటెండెంట్ అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఆవా -ఉర్దూ సీఖెన్-(2026) రండి ఉర్దూ నేర్చుకుందాం

**(2026)) " పుస్తక ఆవిష్కరణ ఉర్దూ భాషా అభివృద్ధికి ఒక చారిత్రక ఘట్టం - అల్పసంఖ్యాక సంక్షేమ శాఖ మంత్రి అల్‌హాజ్ ఎన్.ఎం.డి. ఫరూక్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





ఉర్దూ నేర్చుకుందాం పుస్తకంను అల్పసంఖ్యాక శాఖ మంత్రి అల్ హాజ్ ఎన్ ఎం డి ఫరూక్ ఆవిష్కరించారు. ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నేడు రాష్ట్ర సచివాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అల్పసంఖ్యాక సంక్షేమ, న్యాయశాఖ మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు ఎం.ఎ. షరీఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ మహమ్మద్ ఫరూక్ షిబ్లీ, ఉర్దూ అకడెమి డైరెక్టర్ మహమ్మద్ గౌస్ పీర్ పాల్గొన్నారు. పుస్తక ప్రాముఖ్యత ఈ పుస్తకం ఉర్దూ అకాడమీ 50 ఏళ్ల ప్రయాణంలో ఒక చారిత్రక మైలురాయి. ఛైర్మన్ మహమ్మద్ ఫరూక్ షిబ్లీ నాయకత్వంలో దీనిని రాష్ట్రవ్యాప్తంగా పరిచయం చేయడం జరిగింది. దీంతో ఉర్దూ ప్రేమికులలో కొత్త ఉత్సాహం నెలకొంది. పుస్తక సంకలనం. ఉర్దూ అకడెమి ఛైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉర్దూ అకడెమి డైరెక్టర్ సూచనల తో , ప్రొఫెసర్ ఖాసిం అలీ ఖాన్, ఇఫ్తిఖార్ జమాల్, అబ్దుల్ గనీ కునైన్, సి. అబ్దుల్ అజీజ్, సత్తార్ ఫైజీ, మహమూద్, అబ్దుల్ ఖదీర్ ఈ ఏడుగురు ప్రముఖులు " ఆవో! ఉర్దూ సీఖెన్ (రండి! ఉర్దూ నేర్చుకుందాం") పుస్తకాన్ని సంకలనం చేశారు. ప్రభుత్వ సహకారం. ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో ఆంధ్రప్రదేశ్‌లో ఉర్దూకు రెండవ అధికార భాషగా ప్రముఖ స్థానం లభించింది. ఉర్దూ భాష పరిరక్షణ, అభివృద్ధి దిశగా ఇది ప్రశంసనీయమైన అడుగు. కార్యక్రమం చివరలో పుస్తక సంకలనకర్తలను మంత్రి అల్‌హాజ్ ఎన్.ఎం.డి. ఫరూక్ శాలువ కప్పి అభినందించారు.

# లబ్ధిదారుల ముంగిటకే పింఛన్: ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**37వ వార్డు బీడీ కార్మికుల కాలనీలో 'ఎన్టీఆర్ భరోసా' పంపిణీ**
**అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలి**





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం కల్లూరులో ఘనంగా జరిగింది. శుక్రవారం కల్లూరు అర్బన్ పరిధిలోని 37వ వార్డు బీడీ కార్మికుల కాలనీలో పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఆత్మీయ పలకరింపు ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులతో ఆత్మీయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి వద్దకే పింఛన్ అందడంపై వృద్ధులు, వికలాంగులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో పింఛన్ల కోసం పడిన ఇబ్బందులను గుర్తు చేసుకుంటూ, ఇప్పుడు నేరుగా ఇంటికే వచ్చి పింఛన్ ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ లక్ష్యం అదే.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలు, వృద్ధులు మరియు సామాజికంగా వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై అపోహ వద్దు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 1:**

సంక్షేమ పథకాలపై జనగణన వలన ఎలాంటి ప్రభావం ఉండదని ప్రజలు ఈ విషయంపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని జనగణన చార్జ్ అధికారి తహసిల్దార్ పద్మావతమ్మ పేర్కొన్నారు. శుక్రవారం బండి ఆత్మకూరు కేంద్రంలో జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడుతున్న హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ మే ఒకటి నుండి 30 వరకు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. సహాయ గణాంక అధికారితో కలిసి తాసిల్దార్ పద్మావతమ్మ బండి ఆత్మకూరులో జనగణన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు మండలంలో మొత్తం 83 మంది ఎన్యుమ రేటర్లు, 14 మంది సూపర్వైజర్లను నియమించడం జరిగిందని అన్నారు. సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు తమ విధులను నిబద్ధతతో ఖచ్చితమైన తత్వంతో నిర్వహించాలని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. మండల ప్రజలు జనగణన సిబ్బందికి సరైన సమాచారాన్ని అందించి సహకరించాలని కోరారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 18 550 ను సంప్రదించాలని జనగణన చార్జి అధికారి పద్మావతమ్మ విజ్ఞప్తి చేశారు.

పల్లె వెలుగు
శనివారం 02-05-2026

# ఎమ్మెల్యేను సోషల్ మీడియాలో బెదిరించిన వారిని శిక్షించాలి

**ఎంహెచ్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ మహ్మద్.**



**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి పై దాడి చేస్తామని సోషల్ మీడియాలో బెదిరింపులకు పాల్పడిన వైసిపి కార్యకర్తను అరెస్ట్ చేసి చట్ట ప్రకారం శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన యం హెచ్ పి యస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్. ఈ మేరకు కర్నూల్ జిల్లా యస్పీ మరియు ఆదోని డీ యస్పీ వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకపోతే ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని హెచ్చరించారు నూర్. వివధ అంశాల్లో తాము ఎమ్మెల్యే పార్థసారధిని వ్యతిరేకించినప్పటికీ ఈ విషయంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఎమ్మెల్యే కు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. తమ కార్యకర్త దుర్మార్గపు వ్యాఖ్యలను ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాదరెడ్డి మరియు ఆయన కుమారుడు మనోజ్ రెడ్డి ఖండించాలని కోరారు. ఖండించకపోతే విద్వేషపూరిత వ్యాఖ్యలకు వారి మద్దతు ఉన్నట్లు ప్రజలు భావిస్తారని అన్నారు నూర్ అహ్మద్.

# మేడే స్ఫూర్తితో కార్మిక కర్షక ఐక్యతను చాటుదాం సిపిఎం





**ఆదోని (పల్లె వెలుగు):**

140 సంవత్సరాల క్రితం వెట్టిచాకిరి మరియు కార్మిక అణిచివేతకు నిరసనగా కార్మికులు అందరూ ఐక్యమై పోరాడి 8 గంటల పనిని సాధించుకోవడం జరిగిందని, నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చి కార్మికుల నడ్డి విరుస్తుందని ఈ నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మిక ఐక్యతను మేడేస్ఫూర్తితో చాటి చెబుదామని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి లింగన్న, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి.విరారెడ్డి, డి రామాంజనేయులు,జే రామాంజనేయులు పిలుపునిచ్చారు.ఈరోజు ఆదోని మండలంలోని, పాండవగల్లు పెద్ద తుంబలం, గనేకల్లు హనవాళ్ గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించి ఇక్కడ జరిగిన సభల్లో వారు మాట్లాడారు మాట్లాడారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికులకు అన్యాయం చేసే లేబర్ కోడ్ లు అమలు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధపడటం సిగ్గుచేటు అన్నారు. రాబోయే కాలంలో లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కార్మిక కర్షక ఉద్యమాలు తీవ్రతరం చేద్దామని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు భాష, పాండురంగ, హనుమంత్ రెడ్డి, ఆ గ్రామాల శాఖ కార్యదర్శిలు దస్తగిరి బాషా, అనీఫ్ భాష, గోవిందు, పార్టీ కార్యకర్తలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ముజఫర్ నగర్ ఉర్దూ పాఠశాల విద్యార్థుల ఘనత

## -ఎంఈఓ శ్రీనివాసులు అభినందనలు







**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని కల్లూరు మండల విద్యాశాఖాధికారి (-1) మరియు స్పెషల్ ఆఫీసర్ ఎం. శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ముజఫర్ నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ)లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలి బ్యాచ్‌లోనే 93% ఉత్తీర్ణత ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ఉన్నతీకరించబడిన (ఖజూస్త్రతీఘుసవస) ఈ ఉర్దూ పాఠశాల నుండి మొదటి బ్యాచ్ విద్యార్థులు పది పరీక్షలకు హాజరై, 15 మందికి గాను 14 మంది (93%) ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల కృషిని, ఉపాధ్యాయుల పట్టుదలను ఆయన కొనియాడారు. ప్రతిభావంతులకు నగదు బహుమతులు పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు వారి పైచదువుల నిమిత్తం ఎంఈఓ స్వయంగా నగదు బహుమతులను అందజేశారు: ప్రథమ బహుమతి: అఫిఫా (560/600) - రూ. 2000/- ద్వితీయ బహుమతి: ఎస్. సన (526/600) - రూ. 2000/- తృతీయ బహుమతి: అఫ్రిన్ (487/600) - రూ. 1000/- విద్యార్థులందరూ తప్పనిసరిగా ఇంటర్మీడియట్‌లో చేరి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ప్రధానోపాధ్యాయుడికి సత్కారం. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విజయానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయుడు సి. వీరేశప్పను ఎంఈఓ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఫెయిల్ అయిన ఒక్క విద్యార్థి కూడా అధైర్యపడకుండా, సప్లిమెంటరీ పరీక్షల్లో విజయం సాధించి 100% ఫలితాన్ని అందించాలని ఆయన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు సి.ఆర్.పిలు పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ అర్జీలపై కలెక్టర్ స్వయంగా సమీక్ష

**అర్జీదారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్.**

**పరిష్కారాలపై ప్రజల సంతృప్తి తెలుసుకుంటున్న ప్రత్యేక చర్యలు.**

**ముఖ్యమంత్రి ఎండార్స్ చేసిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి.**

**క్షేత్రస్థాయిలో సమస్యలకు వేగవంతమైన పరిష్కారం.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చేందుకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కీలక చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా పి జి ఆర్ ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) ద్వారా పరిష్కరించబడిన అర్జీలను స్వయంగా మళ్లీ సమీక్షిస్తూ, ప్రజల అభిప్రాయాలను నేరుగా తెలుసుకునే ప్రత్యేక విధానాన్ని అమలు చేస్తున్నారు. శు క్రవారం కలెక్టర్ ఛాంబర్ లో పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కార ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు న్యాయం జరిగేలా ప్రతి అర్జీపై సమగ్రంగా పరిశీలన జరగాలని, సమస్యల పరిష్కారంలో ఆలస్యం చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజల సంతృప్తే పరిపాలనకు మూలాధారం అని, అందుకే ప్రతి ఫిర్యాదును ప్రాముఖ్యతతో తీసుకుని వేగంగా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రతి వారం పరిష్కరించబడిన అర్జీలకు సంబంధించి అర్జీదారులతో కలెక్టర్ గారు నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడి, వారి సమస్యలు నిజంగా పరిష్కారమయ్యాయా లేదా, అందించిన పరిష్కారం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారా లేదా అన్న విషయాలను స్వయంగా తెలుసుకుంటున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి ఎండార్స్‌మెంట్ ఉన్న గ్రీవెన్స్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి పరిష్కార స్థితిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రజల నుంచి నేరుగా ఫీడ్‌బ్యాక్ సేకరించడం జరుగుతుండగా, ఇంకా పరిష్కారం కాని లేదా అసంపూర్తిగా ఉన్న సమస్యలను వెంటనే గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి లోపాలు ఉన్నా అవి వెంటనే సరిదిద్దేలా అధికారులను కలెక్టర్ ఆదేశిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇప్పటికే పలు సమస్యలు పరిష్కార దిశగా ముందడుగు వేశాయి. పాణ్యం మండలం చెంచు కాలనీకి చెందిన స్కూల్ భవనం ఆక్రమణ సమస్యను పరిష్కరించి, ఆ స్థలాన్ని విద్యాశాఖ అధికారులకు అప్పగించారు. అలాగే అక్కడ స్మశానవాటిక కోసం స్థలం కేటాయించేలా తహసీల్దార్, ఎంపీడీవోలకు సూచనలు ఇచ్చారు. ఇదే విధంగా డాటెడ్ ల్యాండ్స్‌కు సంబంధించిన ఒక కేసులో రీ-సర్వేలో తగ్గిన భూభాగంపై వచ్చిన ఫిర్యాదును వెంటనే పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ విధమైన ప్రత్యక్ష ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ అమలు చేయడం ద్వారా పరిపాలనపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆస్పత్రిలో రోగులకు అందని మందులు

**ఆదోని ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ వైద్యురాలిపై చర్యలు తీసుకోవాలి.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని ప్రభుత్వ యునాని హాస్పిటల్ లో ఇన్చార్జి వైద్యురాలు ఏ. ఐషా జాబీన్ మందులు ఉండి కూడా రోగులకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న వైద్యురాలు పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇంచార్జ్ సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ ఆస్పరి మండలం ములుగుందం గ్రామానికి చెందిన ఓ వికలాంగుడు మూడు రోజుల క్రితం హాస్పిటల్ వెళ్లడం జరిగిందన్నారు, ఇలా అనేకమంది బాధితులు ఉన్నారని వాళ్లందరూ కూడా యునాని మందులు బాగుంటాయని విని ఆసుపత్రికి వస్తే, అక్కడి వైద్యులు తమ తో ఉన్న మందులు ఇచ్చారన్నారు. మిగితావి అయిపోయాయని, ఇన్చార్జి వద్ద తీసుకోవాలని సూచించారని ఇన్చార్జిని సంప్రదిస్తే 'నా కస్టడీలో ఉన్న మందులు నేను ఇవ్వను. ఏ డాక్టర్తో చూపించుకున్నారో వారి దగ్గరే తీసుకోండి' అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారన్నారు.బయట డాక్టర్లు వచ్చి ఇన్చార్జికి చెప్పిన,ప్రభుత్వం సరఫరా చేసిన మందులు పేదలకు అందకుండా గడువు తీరిపోతున్నాయని అయినప్పటికీ మందులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న వైద్యురాలు పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు బయట డాక్టర్లు వచ్చి ఇన్చార్జికి చెప్పిన, మందులు ఇవ్వని వైనం, తాను వికలాంగుడినని చెప్పినా కనీస గౌరవం



ఇవ్వలేదని, ప్రభుత్వం సరఫరా చేసిన మందులు పేదలకు అందకుండా గడువు తీరిపోతున్నాయని ఆరోపించారు. తనలాంటి ఎందరో రోగులు మందులు లేక వెనుదిరుగుతున్నారని, ఇన్చార్జి వైద్యురాలిపై విచారణ జరిపి పేదలకు మందులు అందేలా చూడాలని జిల్లా వైద్యాధికారులను కోరారు.

# 140 వ మేడే దినోత్సవం సందర్భంగా లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుదాం











**8 గంటల పని కొనసాగింపుకై పోరాడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం సిఐటియు**

**ఆదోని ( పల్లె వెలుగు ) :**

ఆదోని పట్టణంలోని సిఐటి ఆధ్వర్యంలో మేడే దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణలు మున్సిపాలిటీ ఆటో అమాలి ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ చేయడం సిఐటియు ఆఫీస్ నుంచి భీమా సర్కిల్ మీదగా రెవెన్యూ భావన వరకు ర్యాలీ నిర్వహించడం అనంతరం రెవిన్యూ భవన్లో మేడే సభ పట్టణ అధ్యక్షులు పిఎస్ గోపాల్ మండల అధ్యక్షులు జే రామాంజనేయులు అధ్యక్షతన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు సీనియర్ నాయకులు ఈరన్న సిఐటియు కార్యదర్శి తిప్పన్న, సాయి కార్యదర్శ లక్ష్మన్న, అంగన్వాడి సరోజ తదితరులు మాట్లాడుతూ, 140 సంవత్సరాల క్రితం వెట్టిచాకిరి మరియు కార్మిక అణిచివేతకు నిరసనగా కార్మికులు అందరూ ఐక్యమై పోరాడి 8 గంటల పనిని సాధించుకోవడం జరిగిందని, నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చి కార్మికుల నడ్డి విరుస్తుందని ఈ నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మిక ఐక్యతను మేడేస్ఫూర్తితో చాటి చెబుదామని అన్నారు.కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికులకు అన్యాయం చేసే లేబర్ కోడ్ లు అమలు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధపడటం సిగ్గుచేటు అన్నారు. రాబోయే కాలంలో లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కార్మిక కర్షక ఉద్యమాలు తీవ్రతరం చేద్దామని, ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి రైల్వే బ్యాంక్ సంస్థ లను కాపాడాలని, అలాగే కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని. మున్సిపాలిటీ, అంగనవాడి ఆశ తదితర కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను సుప్రీంకోర్టు తీర్పుగా రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చినటువంటి కూటమి ప్రభుత్వం కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేసి కనీస వేతనాలు 26,000 డిమాండ్ చేశారు. అలాగే సుప్రీంకోర్టు ప్రకారం కార్మికులంతా రెగ్యులర్ చేయాలని అన్నారు. వీటి అమలు కోసం రాబోయే కాలం లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కార్మికుల పక్షాన సిఐటి ఆధ్వర్యంలో చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లికార్జున అజీమ్ ఖాన్, తిక్కప్ప హనుమంతు, శంకర్ ముని, గోవిందు, రాజు ,శంకర్, గిరి, కరుణ, లలిత లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోట్ల రద్దుకై పోరాడుదాం







**చికాగో అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై పోరాడుదాం -ఐఎఫ్.టి యు జిల్లా సహాయ కార్యదర్శి కె.చెన్నకేశవులు**

**ఆదోని (పల్లె వెలుగు ) :**

140వ మే డే సందర్భంగా చికాగో అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదామని ఐ.ఎఫ్.టి యు జిల్లా సహాయ కార్యదర్శి కె.చెన్నకేశవులు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు స్థానిక ఆదోని పట్టణంలోని ఐఎఫ్టియు కార్యాలయం, ఉరుకుందప్ప స్థూపం, పై కొట్టాల ప్రాంతాల్లో 14వ మే డే పురస్కరించుకొని కార్మిక జండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఐ. ఎఫ్ .టి.యు జిల్లా సహాయ కార్యదర్శి కె.చెన్నకేశవులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో కార్మిక వ్యతిరేక చట్టాలను బలవంతంగా అమలు చేయాలని పూనుకుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లగా విభజించి,కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాల రాసిందని అన్నారు .ఇప్పటికే ఎనిమిది గంటల పని దినాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేసిందని అన్నారు. కార్పొరేట్లకు వత్తాసు పలకడమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం కంకణబద్ధంగా ఉందని ఆరోపించారు. తక్షణమే కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి, కార్పొరేట్ సంస్థలను ముందుకు తీసుకురావడం దారుణం అన్నారు. ఉపాధి కల్పన ,ఉద్యోగ భద్రత లేక కోట్లాదిమంది భవిష్యత్తు అంధకారంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ కాకుండా ఐక్యంగా కార్మికలోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆనాటి చికాగో అమరవీరుల స్ఫూర్తితో నేడు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. 8 గంటల పని విధానాన్ని మాత్రమే అమలు చేయాలని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం రంగాల కార్మికులను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రతకై ప్రధాన ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.నాగరాజు,పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు కె.సోమశేఖర్, ఐఎఫ్.టీయు నాయకులు వెంకటేష్, నరేష్,హుస్సేన్,రవీంద్ర,ప్రభు,రాము,ఉపేంద్ర,మాసూమ్ భాష, కిరణ్, ప్రేమనంద్, విజయ్ ,రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లాకి వ్యతిరేకంగా ఉన్న నాయకులకు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుదాం

**ఆదోని (పల్లె వెలుగు):**



ఆదోని పశ్చిమ ప్రాంత ఐదు నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా కావాలని కోరుతూ ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 167వరోజు రిలే నిరాహార దీక్షలో, నల్లారెడ్డి, సుభాష్ చంద్రబోస్, ఉసేనప్ప, మల్లయ్య, పాస్టర్ దేవదాసు కూర్చోవడం జరిగింది రిలే నిరాహార దీక్షను ఉద్దేశించి జిల్లా సాధన జేఏసీ నాయకులు నల్లారెడ్డి, సుజ్ఞానమ్మ, బండారి హనుమంతు, మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్న ఆదోనిని జిల్లా చేయాలని పాలక ప్రతిపక్షాలను డిమాండ్ చేస్తున్నాం మరియు ఐదు నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలంటే పశ్చిమ ప్రాంత ప్రజలు వేరే రాష్ట్రాలకు వలస పోకూడదు అంటే విద్యా వైద్యం రావాలంటే 150 కిలోమీటర్ల దూరం ప్రయాణించడం ఆగాలంటే ఆదోని జిల్లా కావాలి ఆదోని జిల్లాపై పాలక ప్రత్యక్ష నాయకులకు ఎందుకు అంత కక్ష ఆదోని జిల్లా చేస్తే నాయకులకు వచ్చే నష్టం ఏమిటి ఆదోని జిల్లా చేసేందుకు ఏమీ అర్హత కావాలో అన్ని అర్హతలు ఉన్నాయి జిల్లా రాష్ట్రాలను దాటేందుకు రైలు మార్గాలు ఉన్నాయి గతంలో విదేశాలకు తెల్ల బంగారాన్ని ఎగుమతి చేసిన ఘనత ఆదోనికి ఉంది, తుంగభద్ర మా పక్కన ఉన్నది, మరియు ఆలూరు కు దేవరగట్టు చరిత్ర ఉంది, మంత్రాలయం కు రాఘవేంద్ర స్వామి చరిత్ర ఉంది, ఎమ్మిగనూరు కు నీలకంఠేశ్వర స్వామి చరిత్ర ఉంది, పత్తికొండ కు పులికొండ రంగస్వామి చరిత్ర ఉంది, ఆదోనికి మహాయోగి లక్ష్మమ్మ, రణమాండల ఆంజనేయస్వామి,జామియా మసీదు చరిత్ర ఉంది, ఇన్ని అర్హతలు ఉన్న మా ఆదోని జిల్లా ఎందుకు చేయటం లేదు జిల్లా చేయటంలో నాయకుల నిర్లక్ష్యాన్ని వీడి ఆదోని జిల్లా చేసి ఐదు నియోజకవర్గాల ప్రజల రుణం తీర్చుకుంటారని ఆదోని జిల్లా సాధన జేఏసీ ద్వారా కోరుచున్నాం, ఈ కార్యక్రమంలో, ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు వైపి నాగరాజు, దాసరి గోవిందు,పి.ఎస్. వీరేష్, జేఏసీ మహిళా నాయకురాళ్ళు రూపమ్మ, కళావతి, లక్ష్మి, దేవి, ఆదోని జిల్లా సాధన జేఏసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుమ్మల బాలస్వామి, బైచిగారి తిమ్మన్న, దిబ్బనకల్ ఉసేనప్ప, గాజుల రామాంజనేయులు రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో ఐ.జె.కె అకాడమీ ఆధ్వర్యంలో వేసవి శిక్షణా తరగతులు ప్రారంభం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**




వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా కర్నూలులోని ప్రముఖ విద్యాసంస్థ 'ఐ.జె.కె ఇంజనీరింగ్ & మెడికల్ అకాడమీ' ప్రత్యేక వేసవి శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికి తీయడంతో పాటు, రాబోయే విద్యా సంవత్సరానికి వారిని సిద్ధం చేసేలా విభిన్న కోర్సులను రూపొందించినట్లు అకాడమీ నిర్వాహకులు తెలిపారు. శిక్షణలోని ముఖ్యాంశాలు: ఈ వేసవి శిబిరాన్ని మూడు విభాగాలుగా విభజించారు: బ్యాచ్-1 (ఏప్రిల్ 28 నుండి): ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు 5 నుండి 10వ తరగతి విద్యార్థులకు గణితం, సైన్స్, స్పోకెన్ ఇంగ్లీష్, తెలుగు మరియు హిందీ పాఠ్యాంశాలపై ప్రత్యేక శిక్షణ. ముఖ్యంగా రీడింగ్ మరియు రైటింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించనున్నారు. బ్యాచ్-2 (మే 1 నుండి): సాయంత్రం 4:30 నుండి రాత్రి 8 గంటల వరకు స్పోకెన్ ఇంగ్లీష్, ఎం.ఎస్. ఆఫీస్ (మీా ౫ఓఓఊఎవ), పబ్లిక్ స్పీకింగ్ మరియు మెమరీ పవర్ పెంచడానికి 'బ్రెయిన్ జిమ్' కోర్సులను నిర్వహిస్తున్నారు. బ్యాచ్-3 (మే 1 నుండి): 10వ తరగతి (స్టేట్/జదీూజు) విద్యార్థులకు ఉదయం 8:45 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో 100% సిలబస్ కవర్ చేసేలా ప్రత్యేక తరగతులు ప్రారంభమయ్యాయి. ఉన్నత విద్యా కోర్సులు: వీటితో పాటు 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇంప్రూవ్‌మెంట్, సప్లిమెంటరీ తరగతులు, అలాగే పాలిటెక్నిక్, బి.టెక్ మరియు డిగ్రీ విద్యార్థులకు రెగ్యులర్ ట్యూషన్లు అందుబాటులో ఉన్నాయని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. వేదిక: షాప్ నెం: 1, 2, 9 & 10, 2వ అంతస్తు, శశికాంత్ ప్లాజా, బిర్లా కాంపౌండ్, కర్నూలు. మరిన్ని వివరాల కోసం 9494660027 నంబర్‌ను సంప్రదించవలసిందిగా కోరారు.

# నవ్వే పువ్వు కావాలి



**పల్లె వెలుగు :**

నవ్వితే వచ్చేది అందం నవ్విస్తే కనపడేది ఆనందంనవ్వే పువ్వు నీవైతే అదేభందం నవ్వుతూ నవ్విస్తేఅదే అనుభంధం నవ్వులు పూయిస్తే పరమానందం నవ్వుల నజరానే ప్రేమాను బంధం నవ్వుల చూపులే ఆభిమానాల అనురాగాలకు నెలవునవ్వు నవ జీవన బృందావనం నవ్వుతో సంతోష సంబరాల వింధు ఉరుకుల పరుగుల జీవితంలో హాయి నిచ్చేది నవ్వు నవ్వుతో ఉత్సాహం ఉల్లాసాలకు మేలుకొలుపు నవ్వుతో సహజీవనం సహనానికి ఉద్దీపనం నవ్వుతో నడక సౌభ్రాతృత్వ సౌభాగ్య సౌందర్య సంపదలకు తరగని నిధి నవ్వు మమత మానవీయతకు పెన్నిధి నవ్వు సామాజిక సమరసతకు సన్నిధి

మనసార నవ్వు మనోశాంతికి చోటివ్వు ఐదు నిమిషాల నవ్వు

ఆయురారోగ్యాలకు నెలవు

నవ్వక పోతే బిపి నవ్వితే హ్యాపీ

నవ్వితే రాలు నవ రతనాలు

నవ్విస్తే రావు ఏ కలహాలు

నవ్వితే దొరికేది ప్రశాంతత

నవ్వకపోతేఅశాంతిఆందోళన

నవ్విస్తే దొరికేది స్నేహం.నవ్వుల్లో బ్రతకాలి నిండుగ నవ్విస్తూ ఎదగాలి మెండుగనవ్వుతూ నడవాలిముందుకు నవ్వుకుంటూనీలో నీవే మెల్లగా నవ్వించు నలుగురు నిను మెచ్చగనవ్వించు నలుగురి ఆరోగ్యాన్ని పెంచగనవ్వుల పండుగ అందరి ఎదల నిండగా నవ్వు ఆత్మస్థైర్యానికిఆలంభనైతె ఆందోళన ఆత్మన్యూనతఅంతమై అభివృధి పురోభివృద్ధివికసిస్తది నవ్వు వేదికగ నవలోకాన్ని నిర్మించు నవ్వు జీవన శైలిలో అంతర్భాగమైతె ఆత్మీయత అనురాగం అభిమానాలకు నీవు చిరునామ కావాలిప్రేమతో నవ్వునలుగురిలో నువ్వు నవ్వుల పూతోటలోనడయాడేనవయవ్వన సుమధుర పరిమళాలపంట కావాలి నీవునవ్వక పోవడం రోగం.నవ్వితేయోగంనవ్వుదాంనవ్విద్దాంఖర్చులేని నవ్వుతో కల్మశాలను కడిగెద్దాంకలహాలు లేని లోకాన్ని నిర్మిద్దాం.

**నేదునూరి కనకయ్య,అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక : హైదరాబాద్**

# ఈ దేశపు అస్థిత్వం హిందుత్వంతోనే ముడిపడి ఉన్నది

## - శ్రీనివాస రామానుజదాసు





**ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**

**ఎమ్మిగనూరు. మే 01 (పల్లె వెలుగు ) :**

ఈ దేశపు అస్థిత్వం హిందుత్వంతోనే ఉన్నదని, హిందుత్వానికి దూరం కావడమంటే తల్లినుండి బిడ్డను వేరుచేయడమేనని ప్రముఖ ధార్మిక ప్రబోధకులు, మధుర వాచస్పతి శ్రీనివాస రామానుజ దాసు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీ గీతామందిరం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మూడు రోజులు వారు శ్రీమద్రామాయణం, మహాభారతం, భాగవతాలపై ప్రవచించారు. ముగింపు సందర్భంగా సామూహిక గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. గీతామందిరం నిర్వాహకులు భక్తాదులందరికీ షడ్రుచోపేతమైన విందు భోజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, గీతామందిరం అధ్యక్షులు యం. లక్ష్మణ్ణ, కార్యదర్శి యం. ఊరుకుందప్ప, విశ్రాంత ఎ.ఎస్.పి బి.పెద్దయ్య, శ్రీ వేంకటసాయి మందిరం అద్యక్షులు, ప్రధానోపాధ్యాయులు యు. శ్రీనివాసులు, బి.రఘురాం, కె నాగేశప్ప, బి. శ్రీనివాసులు, బసన్న, చెన్నారెడ్డి, ఈరన్న, గీతా మందిర్ స్థలదాత కె.అంపయ్య, వాసవి భజన మండలి అధ్యక్షులు జి.రాజేశ్వరితోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు: మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఏపీలో కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష వైఎస్ఆర్సిపి నాయకులను, సోషల్ మీడియా కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులతో వేధిస్తోందని మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. పోలీసు యంత్రాంగాన్ని ప్రభుత్వం తన రాజకీయ అవసరాలకు వాడుకుంటోందని ఆయన మండిపడ్డారు. శుక్రవారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన విమర్శలు సంచలనంగా మారాయి. మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ...జనవరి 31న జరిగిన ఒక ఘటనపై తనపై ఏకంగా 32 కేసులు నమోదు చేశారని, తాజాగా పులివెందుల, వేంపల్లిలో మరిన్ని కేసులు పెట్టారని అంబటి తెలిపారు. వైసిపి మీడియా ఇన్చార్జి పూడి శ్రీహరి విషయంలో కోర్టు బెయిల్ ఇచ్చినా, మళ్లీ ఇతర ప్రాంతాల్లో అరెస్టులు చూపిస్తూ మానసిక హింసకు గురిచేస్తున్నారని ఆరోపించారు. "ప్రభుత్వాలు శాశ్వతం కాదు.. పోలీసు అధికారులు కొందరు రాజకీయ నాయకులకు అనుకూలంగా వ్యవహరించడం మానుకోవాలి. చట్టవ్యతిరేక పనులకు పోలీసులను ఉపయోగించడం సరికాదు," అని ఆయన పోలీసులను హెచ్చరించారు. భవిష్యత్తులో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తుందని, అప్పుడు చట్టపరమైన పరిణామాలు ఉంటాయని సూచించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని, జర్నలిస్టులపై దాడులు, హత్యలు జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం, ప్రతిపక్షాలపై కక్ష సాధింపునకే ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఇంధన కొరతకు చంద్రబాబు, లోకేష్ తీసుకున్న నిర్ణయాలే కారణమని అంబటి రాంబాబు విమర్శించారు. హోల్‌సేల్ వ్యాపారులకు, కాంట్రాక్టర్లకు రిటైల్ బంకుల్లో ఇంధనం ఇవ్వాలని ప్రభుత్వం జీవో ఇవ్వడం వల్లే సాధారణ ప్రజలకు కొరత ఏర్పడిందని అన్నారు. ఈ జీవోను కేంద్ర ప్రభుత్వం కూడా తప్పుబట్టిందని, కేవలం కాంట్రాక్టర్లకు మేలు చేసేందుకే ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకుందని ఆరోపించారు. "చంద్రబాబు నాయుడు లేదా నారా లోకేష్ జన్మలో అమరావతి పూర్తి కాదు. ఎన్ని జన్మలెత్తినా అది సాధ్యం కాని పని. అమరావతి పేరుతో జరుగుతున్న దోపిడీని ప్రజలు గమనిస్తున్నారని అమరావతి రాజధాని నిర్మాణంపై అంబటి సంచలన వ్యాఖ్యలు చేశారు. " ఎన్నికల సమయంలో ప్రజలను దేవుళ్లుగా కొలిచే వారు, గెలిచిన తర్వాత కాంట్రాక్టర్ల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కక్ష సాధింపు చర్యలు మానుకొని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన హితవు పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం క్రెడిట్ చోరికి పాల్పడుతున్నదని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాలు తామే చేశామని చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. అదానీ డేటా సెంటర్ యొక్క పేరు మార్చి గూగుల్ సెంటర్ ప్రారంభిస్తున్నామని చెప్పడం గమనించాలన్నారు. అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే, ఆ కంపెనీ సంబంధిత మాటలు మాట్లాడాలని, ఐతే ఈ కూటమి నేతలు నారా లోకేష్ అసందర్భ వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 2 సంవత్సరాలు పూర్తి ఐనా ప్రజలకు చేసిన మంచి ఏమీలేదని, కేవలం వైసిపి నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. ఒకటవ తేదీ వస్తే అంతా హడావుడి చేస్తూ కెమెరాల మధ్య డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తను హైదరాబాద్ నిర్మించానని చెబుతుంటే ఆయన తనయుడు లోకేష్ అమ్మఒడి పథకం తన మదిలో మెదిలిన పథకం అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వీరు ప్రజలకు చెప్పినవి అనేకం, చేసేవి శూన్యం అని ఎద్దేవ చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజలు ప్రశ్నించే సరికి రాష్ట్రంలో ఎదో ఒక చోట వైసిపి నేతలపై దాడులు కేసులు నమోదు చేసి డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎల్లప్పుడూ కాలం మీవైపు ఉండదు, మళ్లీ గాలి మారుతుందని నూటికి నూరు శాతం మావైపు ఉంటుంది, మూడు సంవత్సరాల తర్వాత వైసీపీ అధికారంలోకి వస్తుంది అపుడు టీడీపీ నేతల పరిస్థితి ఎలావుంటుందో ఒక్కసారి గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. గ్రామాల్లో ఒకరిపై ఒకరికి చిచ్చులు పెడుతున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు.

# బేతంచర్ల మండలంలోని ఎం.పెండెకల్ ఎర్ర చెరువు పునరుజ్జీవం

జలధార - జలహారతితో చెరువులకు పునర్జన్మ.

నీటి భద్రతే లక్ష్యం జలధార కార్యక్రమం వేగం.

పూడికతీతతో పునరుజ్జీవం పొందుతున్న గ్రామీణ చెరువులు.

జలహారతితో భూగర్భ జలాలకు కొత్త ఊపు.






**పల్లె వెలుగు బేతంచెర్ల.**

నంద్యాల జిల్లా బేతంచర్ల మండలంలోని ఎం. పెండెకల్ ఎర్ర చెరువుడ ఒకప్పుడు నీటితో నిండిపోయి చుట్టుపక్కల గ్రామాలకు జీవనాధారంగా నిలిచిన ఈ చెరువు, కాలక్రమేణా పూడికతో నిండిపడి తన మహత్తును కోల్పోయింది. నీరు నిల్వ ఉండక, భూగర్భ జలాలు తగ్గిపోవడంతో రైతుల బోర్లు ఎండిపోయి, సాగు ఆశలు మసకబారాయి. అయితే ఇప్పుడు అదే చెరువు తిరిగి జీవం పొంది, రైతుల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తోంది. సుమారు 78 ఎకరాల విస్తీర్ణంలో విరాజిల్లే ఈ ఎర్ర చెరువుకు పిక్కిలివానిపల్లి గ్రామం సమీపంలోని కొండ ప్రాంతాల నుంచి 4-5 కి.మీ పొడవైన కాలువ ద్వారా వర్షపు నీరు చేరుతుంది. ఒకప్పుడు ఈ నీటితో 300 ఎకరాలకు పైగా సాగు భూములు పచ్చగా మెరిసేవి. కానీ పూడిక పెరిగిపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గి, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా గారు, "గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు కేవలం నీటి వనరులు మాత్రమే కాదు, రైతుల జీవనాడులు. వాటి పునరుద్ధరణ ద్వారా వ్యవసాయం, ఉపాధి, భూగర్భ జలాలన్నీ ఒకేసారి మెరుగుపడతాయి" అని పేర్కొంటూ, చెరువు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సుమారు 4 లక్షల రూపాయల వ్యయంతో పూడికతీత పనులు ప్రారంభమయ్యాయి. గత వారం రోజులుగా జరుగుతున్న ఈ పనులు చెరువుకు మళ్లీ పాత వైభవాన్ని తీసుకురావడానికి దోహదపడుతున్నాయి. జిల్లా కలెక్టర్ కూడా "ప్రతి చుక్క నీరు రైతుకు బంగారమే. చెరువుల పునరుద్ధరణ ద్వారా నీటి సంరక్షణతో పాటు గ్రామాల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలి" అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ చెరువు నిండితే చుట్టుపక్కల 300 బోరు బావుల్లో నీటి మట్టం పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో కంది, వేరుశనగ, మినుము వంటి వాణిజ్య పంటలతో పాటు బీన్స్, చిక్కుడు, టమోటా, మిరప వంటి కూరగాయలు, చామంతి వంటి పూల సాగు మరింత విస్తరించే అవకాశముంది. పెండేకల్లు గ్రామానికి చెందిన రైతు రాజు తన అనుభవాన్ని పంచుకుంటూ, "గతంలో చెరువు పూడిపోయి, మా బోర్లు ఎండిపోయాయి. సాగు చేయడం కష్టమైపోయింది. ఇప్పుడు జలధార - జలహారతి కార్యక్రమంతో పూడికతీత జరుగుతోంది. వర్షాలు పడితే చెరువు నిండిపోతుంది. మళ్లీ మా పొలాల్లో పంటలు పండుతాయని ఆశ కలిగింది" అని ఆనందం వ్యక్తం చేశారు. ఎం.పెండెకల్, వెంకటగిరి, మద్దికుంట, రేపల్లె గ్రామాలకు జీవనాధారంగా ఉన్న ఈ ఎర్ర చెరువు పునరుద్ధరణ ఇప్పుడు ఒక విజయగాథగా మారుతోంది. ఒకప్పుడు ఎండిన నేలపై ఆశలు మిగిల్చిన ఈ చెరువు, ఇప్పుడు మళ్లీ నీటితో నిండుతూ రైతుల భవిష్యత్తుకు కొత్త వెలుగులు నింపుతోంది. ఈ చెరువు కథడ కేవలం పూడికతీత పనుల కథ కాదు. ఇది ప్రభుత్వ సంకల్పం, అధికారుల కృషి, రైతుల ఆశల కలయికగా రూపుదిద్దుకుంటున్నది.

# వాటర్ ప్లాంట్ మరమ్మతులు

*హోళగుంద పల్లె వెలుగు మే 01*



హొళగుంద మండలంలోని గజ్జహళ్లి గ్రామంలో నీటి సమస్యలను పరిష్కరించేందుకు వాటర్ ప్లాంట్‌కు అవసరమైన మరమ్మతులు చేపట్టారు. స్పెసెల్ అధికారి చక్రవర్తి , పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో ఈ పనులు విజయవంతంగా పూర్తి అయ్యాయి. ఈ మరమ్మతుల పనులకు ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్ల నబీరాసుల్ సహకారం అందించారు. ప్లాంట్ సక్రమంగా పనిచేయడం వల్ల గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రానుంది. ఈ కార్యక్రమంలో మకన్న, శంకర్ రెడ్డి, లింగన్న గౌడ్, వాటర్ మాన్ కరీంసాబ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ చర్యపై సంతృప్తి వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగు గంగ కాలువపై యదేచ్ఛగా మట్టి రవాణా

**కాలువలో పడిన మట్టి టిప్పర్**

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే1:**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ పరిసర ప్రాంతాల నుండి గత కొద్దిరోజులుగా ఎర్రమట్టి యదేచ్ఛగా తరలిపోతూ ఉంది. మట్టి మాఫియా దారులు మట్టిని తరలించడంలో నిబంధనలకు తిలోదకాలిచ్చి యదేచ్ఛగా బహిరంగంగా మట్టిని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. శుక్రవారం సాయంత్రం మట్టిలోడుతో వెళుతున్న టిప్పర్ కృష్ణా నంది సమీపంలో తెలుగు గంగ కాలువలోకి దూసుకొని వెళ్లడంతో ఈ బాగోతం అంతా వెలుగులోకి వచ్చింది. కాలువలో పడిన టిప్పర్ లో మట్టిని కింద పడవేసి టిప్పర్ను బయటికి తీసుకుని వచ్చేందుకు అక్రమార్కులు ప్రయత్నాలు చేసుకుంటూ ఉన్నారు. తరలించుకునిపోతున్న మట్టికి రాయల్టీ చెల్లిస్తూ ఉన్నామన్న విషయాన్ని సాకుగా చూపి మట్టిని బహిరంగంగా తరలించుకొని పోతూ ఉన్నారు. ప్రత్యేకించి ఒక్కొక్క టిప్పర్ లో 18 టన్నుల మట్టిని నింపాల్సి ఉండగా అదనంగా మరో 12 టన్నులను మట్టిని నింపుతున్నారు. ఒక్కో టిప్పర్ పది టన్నులు ఉండగా దాదాపు 40 టన్నుల మేర తెలుగు గంగ కాలువ కట్టల పై నుండి టిప్పర్లు మహానంది ప్రాంతాలకు తరలిపోతున్నాయి. రాయల్టీ చెల్లిస్తున్నప్పుడు యదేచ్ఛగా రోడ్డు మీదనే టిప్పర్లు వెళ్లాల్సి ఉండగా తెలుగు గంగ కట్ట పైనుండి టిప్పర్లు ఎందుకు వెళ్తున్నాయని పలువురు చర్చించుకోవడం చర్చకు దారితీస్తూ ఉంది. దాదాపు 40 టన్నుల మేర బరువుతో వెళుతున్న టిప్పర్ల కారణంగా భవిష్యత్తులో తెలుగు గంగ కట్టలు బలహీన పడిపోతే తమ పరిస్థితి ఏమిటని రైతులు ఆందోళన చెందుతున్నారు. కడమల కాల్వ నుండి మహానంది వరకు దాదాపు పది కిలోమీటర్లు పైగానే తెలుగు గంగ కాలువ కట్టలు ఉన్నాయి. ప్రతినిత్యం అధిక లోడుతో టిప్పర్లు వెళ్తూ ఉన్న కారణంగా కాల్వ కట్టలు కృంగిపోయే అవకాశం



ఉంది. తెలుగు గంగ కాల్వాలపైనే టిప్పర్లు వెళ్తూ ఉంటే తెలుగు గంగ శాఖకు చెందిన కింది స్థాయి అధికారులతో పాటు ఉన్నత స్థాయి అధికారులు కూడా నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మట్టి మాఫియా దారులతో తెలుగు గంగాకు చెందిన క్రింది స్థాయి అధికారులు కుమ్మకు అయ్యారా? అనే అనుమానాలు కూడా తలెత్తుతూ ఉన్నాయి. కడమల కాలువ నుండి, తెలుగంగ కట్ట మీదుగా పెద్ద కొట్టాల, అయ్యలూరు మెట్ట, పొన్నాపురం, సుగాలి మిట్ట తదితర ప్రాంతాలకు మట్టి తరలిపోతూ ఉంది. నంద్యాలకు సమీపంలోని ఓ ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రికి మట్టిని తరలించేందుకు లక్షల రూపాయల మేర ఒప్పందం చేసుకున్నట్లుగా సమాచారం. ఇటీవల మహానందిలో భవన నిర్మాణాలకు 100 టిప్పులకు పైగా మట్టిని తరలించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అక్రమంగా మట్టిని తరలించే విషయంపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని తెలుగు గంగ కాలువ పరివాహక ప్రాంతంలో ఉన్న రైతాంగం కోరుతూ ఉన్నారు.

# “మేడే“ స్ఫూర్తితో ఊరి బడి కోసం ఉద్యమిస్తాం

**-యుటిఎఫ్ నేతలు ఎస్.ఓబుల్ రెడ్డి, కె.సుధాకర్.**

**-బద్వేలు లో ఘనంగా “మేడే“ వేడుకలు.**

**బద్వేల్, మే 01 (పల్లె వెలుగు)**

ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం, ఊరి బడిని కాపాడుకునేందుకు “మేడే” స్ఫూర్తితో ఉద్యమిస్తామని యుటిఎఫ్ కడప జిల్లా మాజీ అధ్యక్షుడు ఎస్.ఓబుల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కె.సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 136 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బద్వేలు లోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద యుటిఎఫ్ పతాకావిష్కరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. యుటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.ఓబుల్ రెడ్డి యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్.ఓబుల్ రెడ్డి, కె.సుధాకర్ లు మాట్లాడుతూ పాలకవర్గాలు ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి క్రమక్రమంగా తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే సంస్కరణల పేరుతో విద్యారంగాన్ని గందరగోళపరుస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడతామని, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు కృషి చేయకపోగా, ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం 117 జీవోను ప్రవేశపెట్టి విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా తయారు చేసిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో 117 ను రద్దు చేస్తామన్న కూటమి ప్రభుత్వ పెద్దలు, ఇచ్చిన మాటకు కట్టుబడి బేషరతుగా 117 జీవోను రద్దు చేయడంలో విఫలం చెందారన్నారు. 117 జీవోను పాక్షికంగా రద్దుచేసి గత పాలకుల విధానాలనే కొనసాగిస్తున్నారన్నారు. పాలకుల వైఖరి చూస్తే ఊరి బడిని ఊరికి దూరం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు ఊరి బడి లేకపోతే పేద, బడుగు, బలహీన వర్గాల వారికి విద్య దూరమవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు విద్యను దూరం చేసే సంస్కరణలను అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. కూటమి ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించకపోతే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాలకుల వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే



ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. 12వ పీఆర్సీ చైర్మన్ ను నియమించి, మధ్యంతర భృతిని ప్రకటించాల్సి ఉన్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు డిఏలు చెల్లింపులకు నోచుకోలేదని, గత పిఆర్సీ, బకాయిలతో పాటు, డిఎ, సరెండర్ లీవ్ లతో కలిసి ఇంకా 25వేల కోట్ల బకాయిలను ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉందన్నారు. బకాయిల చెల్లింపులకు రోడ్ మ్యాప్ ను ప్రకటించి, చెల్లింపులకు చర్యలను చేపట్టాలన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూటమి ప్రభుత్వం సైతం ఉద్యోగ, ఉపాధ్యాయుల వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ టి.శివప్రసాద్, జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ వీరదాసరి క్రిస్టఫర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, యుటిఎఫ్ బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, సి.కంచిరెడ్డి, ట్రెజరర్ ఎ.లాజరస్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.వి.చంద్ర శేఖర్, పాలా శ్రీనివాసులరెడ్డి, పి.చక్రపాణి, డి.కొండయ్య, ఆర్.వెంకట రమణ, ఎస్.ప్రసాద్, ఎన్.కొండయ్య, ప్రభాకర్ రాజు, ఎన్.దస్తగిరి, కె.శ్రీనివాసులు, దేవిడ్ , శ్రీరాములు, అన్వర్ భాష, గోపవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సత్యానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ల వద్ద శీతలీకరణ చర్యలు





**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరంలోని అన్న క్యాంటీన్ల వద్ద వేసవి తీవ్రత దృష్ట్యా శీతలీకరణ చర్యలు చేపడుతున్నట్లు కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శుక్రవారం ఆయన చెక్‌పోస్ట్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలు ఎండ తీవ్రతకు ఇబ్బంది పడకుండా అన్న క్యాంటీన్ల ముందు గ్రీన్ షెడ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే క్యాంటీన్ భవనాలపై థర్మల్ కూల్ పెయింటింగ్ వేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే స్వచ్ఛత పనులు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, ప్రతిరోజూ నోడల్ అధికారులు తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. ప్రజలకు మెరుగైన వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి ఫలితాల్లో అవుకు అభిషేక్ ప్రతిభ








**నంద్యాల ప్రతినిధి. మే 01 (నంది పత్రిక )**

పదవ తరగతి ఫలితాల్లో నంద్యాల పట్టణంలో శ్రీ లక్ష్మి స్కూల్ లో 557 మార్కులతో అవుకు అభిషేక్ ప్రథమ శ్రేణిలో టాప్ వన్ స్థాయిలో రాణించి ఫలితాల్లో సత్తా చాటారు. అవుకు అభిషేక్ 557 మార్కులతో టాపర్ వన్ గా నిలబడడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి స్కూల్ వారు మాట్లాడుతూ ఎస్ఎస్సి ఫలితాల్లో టాపర్ వన్ గా రాణించడం ఉపాధ్యాయుల శ్రద్ధ నిబద్ధత కారణమని విద్యార్థుల శ్రద్ధ తల్లిదండ్రుల సహకారం ఎనలేనిదని తెలిపారు. తండ్రి అవుకు దయాకర్, విజయ్ కొడుకు అవుకు అభిషేక్ ను అభినందించారు.

## పోరుమామిళ్లలో సన్ ఎలెక్ట్రికల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల మర్యాదపూర్వక కలయిక నల్లేరు విశ్వనాథ రెడ్డి శుభాకాంక్షలు



పోరుమామిళ్ల, మే.01(పల్లె వెలుగు)

వైఎస్సార్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల పట్టణంలో సన్ ఎలెక్ట్రికల్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్త కమిటీ నియామకాలు జరగడంతో, అసోసియేషన్ అధ్యక్షులు మరియు సభ్యులు ప్రముఖ నాయకుడు నల్లేరు విశ్వనాథ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ అసోసియేషన్‌కు అధ్యక్షులుగా శ్రీ గాజులపల్లె సూర్య కుమార్, కార్యదర్శిగా శ్రీ ఎస్. మాబువల్లి, కోశాధికారిగా శ్రీ మస్తాన్, గౌరవ సలహాదారులుగా శ్రీ వెంకట రెడ్డి, శ్రీ ప్రతాప్, అలాగే గౌరవ అధ్యక్షులుగా శ్రీ వి. వెంకట నారాయణ గారిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు తమ లక్ష్యాలు, కార్యక్రమాల గురించి వివరించగా, నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ సేవలో ముందుండాలని, ఎలెక్ట్రికల్ రంగంలో కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరిసిన ఆణిముత్యం



రుద్రవరం. పల్లె వెలుగు :

రుద్రవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న జాస్మిన్ అనే విద్యార్థి 10 పరీక్ష ఫలితాల్లో 572 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాల కు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చింది. శుక్రవారం ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ మాట్లాడుతూ తమ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే 572 మార్కులు సాధించిన జాస్మిన్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో ఇంటి దగ్గర కూతురును బాగా చదివించి మంచి మార్కులు రావడానికి కృషి చేసిన జాస్మిన్ తల్లిదండ్రులు దస్తగిరి, హసీనా ను ప్రశంసించారు.

# మే డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ, బహిరంగ సభ

## కార్మిక హక్కుల పరిరక్షణకు పోరాట పిలుపు






**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (మే 1) :--**

ప్రపంచ కార్మికుల ఐక్యతకు ప్రతీక అయిన మే డే సందర్భంగా బేతంచర్ల పట్టణంలో పలుచోట్ల జెండా ఆవిష్కరణ చేసి, ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో జెండా ఆవిష్కరణ నిర్వహించి పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ మరియు బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ నుండి సత్రం అమ్మవారి సందుల వరకు కార్మికులు డప్పులతో, ఉత్సాహభరిత ర్యాలీగా సాగారు. వివిధ రంగాలకు చెందిన కార్మికులుమోటర్ వర్కర్స్, నిర్మాణ కార్మికులు, అంగన్వాడి వర్కర్లు, వ్యవసాయ కూలీలు,పారిశుధ్య కార్మికులు, రైతు సంఘం నాయకులు, చిన్న పరిశ్రమల కార్మికులు పాల్గొని ఐక్యతను ప్రదర్శించారు. ర్యాలీ అనంతరం పాత బస్టాండ్ వద్ద బహిరంగ సభ నిర్వహించారు మొదటగా పాత బస్టాండ్ సిఐటియు కార్యాలయం దగ్గర డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న తో జెండా ఆవిష్కరణ నిర్వహించారు . ఈ సభకు మోటర్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షత వహించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికుల హక్కులు, సామాజిక న్యాయం, ఉద్యోగ భద్రత అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, రైతు సంఘం నాయకులు వి. సుబ్బరాయుడు, రైతుసంఘము కార్యదర్శి రామమోహన్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు షేభా రాణి, సిఐటియు పట్టణ అధ్యక్షులు ఖాజా తదితరులు మాట్లాడుతూ మే డే పుట్టుకకు కారణమైన 1886లో అమెరికాలోని చికాగోలో కార్మికులు 8 గంటల పని విధానం కోసం చేసిన చారిత్రక పోరాటాన్ని గుర్తుచేశారు. రోజుకు 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల వ్యక్తిగత జీవితం అనే హక్కుల కోసం కార్మికులు ప్రాణత్యాగాలు చేశారని తెలిపారు. ప్రస్తుతం పని గంటలను పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కార్మికుల హక్కులను హరించే చర్యలని విమర్శించారు. 8 గంటల పని విధానాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా అన్ని రంగాల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అంగన్వాడి, ఆశా వర్కర్లు, కాంట్రాక్ట్ కార్మికులు, గిగ్ & ప్లాట్‌ఫామ్ వర్కర్లు, వ్యవసాయ కూలీలు తక్కువ వేతనాలు, రైతులకు గిట్టుబాటు ధరలు ఉద్యోగ భద్రత లేకపోవడం, సామాజిక భద్రతా లోపం వంటి సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ (వేతన కోడ్, ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్, సోషల్ సెక్యూరిటీ కోడ్, ఆక్యుపేషనల్ సేఫ్టీ కోడ్) కార్మిక హక్కులను బలహీనపరుస్తున్నాయని విమర్శించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కార్మిక సమస్యల పరిష్కారంలో విఫలమవుతోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్మికులు, మహిళలు, పాల్గొని విజయవంతం చేశారు.

# రుద్రవరం లో ఘనంగా మే డే వేడుకలు



**రుద్రవరం. పల్లె వెలుగు :**





నంద్యాల జిల్లా రుద్రవరం మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ సమీపంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శివ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గుర్రం శంకరయ్య మరియు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అందరూ కలిసి సిఐటియు జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గుర్రం శంకరయ్య మీడియాతో మాట్లాడుతూ 1886 మే 1న సుమారు 140 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగోలో కార్మికులు తమ పని గంటలను రోజుకు ఎనిమిది గంటలకు పరిమితం చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేశారని ఆయన అన్నారు. ఈ శాంతియుత నిరసనపై పోలీసులు కాల్పులు జరపడం వల్ల (హే మార్కెట్) వ్యవహారం వల్ల అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని ఈ త్యాగాలను స్మరించుకుంటూ మే 1 వ తేదీన కార్మికుల దినోత్సవం గా మనము జరుపుకుంటున్నామన్నారు. ఈ సమ్మె ముఖ్య ఉద్దేశం ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఎనిమిది గంటలు వినోదం అనే నినాదంతో కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి సాధించిన విజయానికి ఇది ప్రతీకగా చెప్పుకోవచ్చు అని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు అందరూ ఒక్కటై తమ హక్కుల కోసం పోరాడి ఐక్యమత్యమే మహాబలం అని మే డే గుర్తుచేస్తుందని ఆయన తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శివ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికులు అందరూ ఒకటే పోరాడి ప్రా ణాలను త్యాగం చేసిన రోజు ఈ మే డే ప్రత్యేకత అని అన్నారు. అమెరికా సామ్రాజ వాదులపై వ్యతిరేకంగా పోరాడిన వారిలో కార్మికులే ముఖ్యపాత్ర పోషించారన్నారు. ఈ పోరాటంలో లెనిన్ నాయకత్వంలో కార్మికులు సామ్రాజ్యవాదులకు, అమెరికా ప్రభుత్వంపై కార్మిక హక్కులను అణిచివేస్తున్నారని పోరాటం చేయడం జరిగిందని అన్నారు. దాదాపు 100 రోజులపాటు సాగిన ఈ పోరాటంలో చికాగో నగరంలో భారీ ర్యాలీ చేసిన సందర్భంగా అక్కడ ఉన్న సామ్రాజవాదు లు, బ్రిటిష్ ప్రభుత్వం కలిసికార్మికులపై కాల్పులు జరపగా కార్మికుల ప్రాణ త్యాగమే ప్రపంచంలోనే కొత్త వెలుగును ప్రసాదించిన రోజు గా చెప్పుకోవచ్చు అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేము మనుషులమే మా శక్తికి కూడా పరిమితులు ఉంటాయి ఈ చాకిరి మేము చేయలేమని పనిముట్లు కిందపడేసి ఎనిమిది గంటల పని దినముల కోసం పోరాడి చివరకు ప్రాణాల సైతం తృణప్రాయంగా త్యాజించడం కార్మికుల పోరాట పటిమ కు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు బహుళ జాతి కంపెనీల కు హామీలు ఇస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అసంఘటిత రంగంలో అయితే మరింత విస్తరించిందని ప్రభుత్వాలు కాంట్రాక్టు, మరియు పార్ట్ టైం ఉద్యోగాల పేరుతో ప్రవేశపెట్టిన అవుట్ సోర్సింగ్ విధానంలో నూ కార్మిక చట్ట ల నియమాలు అమలు కావడం లేదని, అంగన్వాడి టీచర్లకు, ఆశ వర్కర్లకు తగినంత వేతనాలు ఇచ్చి ఆప్షనల్ దినాలలో సెలవులు ప్రకటించాలని ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు డిమాండ్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా 1886లో ఆరంభమైన ఈ ఉద్యమం నేడు 140 ఏళ్ల పండుగగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆటో యూనియన్ అధ్యక్షుడు లాలు, కార్యదర్శి గంగయ్య, ముసలయ్య, అప్సల, వెంకటాద్రి, అంగన్వాడీ టీచర్లు గీత, సరిత, సుజాత, కార్యకర్తలు వరలక్ష్మి, హుస్సేన్ బి తదితరులు పాల్గొన్నారు.

# భారీ లాభాల పేరుతో సైబర్ నేరగాళ్ల బెట్టింగ్ మోసాలు

**ముసుగులో మోసాలు . వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దు...**

**సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**



వంటి పేర్లతో కొన్ని నకిలీ ఆన్‌లైన్ బెట్టింగ్ వెబ్ సైట్లు మరియు మొబైల్ యాప్‌లు సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని ఈ తరహా వెబ్‌సైట్లు ప్రజ లను ఆకర్షించడానికి భారీ లాభా లు, బోనస్‌లు, క్యాష్ రివార్డులు ఇస్తామని చెప్పి, డబ్బులు డిపా జిట్ చేయించే ప్రయత్నం చేస్తు న్నారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఇటువంటి నకిలీ బెట్టింగ్ సైట్లు, యాప్‌లకు దూరంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ తమ వ్యక్తి గత వివ రాలు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దని కర్నూలు ఎస్పీ సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ చట్టవిరుద్ధమని, ఇలాం టి కార్యకలాపాల్లో పాల్గొన్నవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా యువత ఇటువంటి మోసాలకు గురికాకుండా అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద వెబ్‌సైట్లు లేదా యాప్‌ల గురించి సమాచా రం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ పోలీసు లకు సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 లేదా, వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# రమణీయం కోసిగయ్య స్వామి రథోత్సవం

**రథోత్సవం పై డ్రోన్ ద్వారా పూలవర్షం**





**కోసిగి మండలం :- (పల్లె వెలుగు న్యూస్ )**

మండల ప్రజల ఆరాధ్య దైవమైనటువంటి కోసిగయ్య స్వామిగా పిలవబడే ఆంజనేయస్వామి రథోత్సవం శుక్రవారం జరిగింది. కోసిగయ్య స్వామి కు తెల్లవారుజాము నుండి అర్చకులు గోపాల్ స్వామి,శ్రీరాములు, ఆధ్వర్యంలో అభిషేకం,ఆకు పూజ, పుష్పాలంకరణ, మహా మంగళ హారతు లు వంటి విశేష పూజలు చేశారు. సంధ్య వేళ సంధ్య వేళ అశేష జన వాహిని మధ్య డప్పు మేళా తాళాలు నడుమ కోసిగయ్య స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది, ముందుగా ఆలయ ధర్మకర్తలు వంశపార్యపరంగా శ్రీనివాసులు దొర,మురళి కృష్ణంరాజు దొర, పూర్ణకుంభంతో రథోత్సవం మద్దతు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, నూతన పెళ్లి జంటలు వధూవరులు రథోత్సవం పై ఉన్న కలశం ను తిలకించడం విశేషం, భక్తులు భారీగా పాల్గొని టెంకాయలు పూజలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు రథోత్సవంలో పాల్గొనడం విశేషం రథోత్సవంలో ఇరు రాజకీయ పార్టీలు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి సాయికుమార్, రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ మంజునాథ్,నేతృత్వంలో ఎస్సై రమేష్ రెడ్డి,గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణకు మాతృవియోగం

**నంద్యాల జిల్లా సిపిఐ శ్రేణుల సంతాపం.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ మాతృమూర్తి కాకా గౌరమ్మ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ఆమె మరణ వార్త తెలియగానే నంద్యాల జిల్లా సిపిఐ శ్రేణుల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణకార్యదర్శి ప్రసాద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మురళీధర్ ఒక ప్రకటనలో గౌరమ్మ మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. రామకృష్ణను ఉన్నతమైన ప్రజా నాయకుడిగా తీర్చిదిద్దడంలో ఆమె పాత్ర మరువలేనిదని, తన కుమారుడిని ప్రజా సేవకే అంకితం చేసిన గొప్ప మాతృమూర్తిని కోల్పోవడం పార్టీకి తీరని లోటని వారు పేర్కొన్నారు. గౌరమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, రామకృష్ణ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు



**కేసముద్రం, మే 01**

:కేసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో 140వ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుండి మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ సెంటర్లో హమాలి కార్మికుల జెండా గద్దెపై హమాలీ యూనియన్ అధ్యక్షులు బండి రాజు, మిల్ డ్రైవర్ యూనియన్ జండా గద్దపై అధ్యక్షులు ఎస్.కె రహిమాన్, చిరు వ్యాపారుల సంఘం జెండాగద్దెపై అధ్యక్షులు పానుగంటి సుధాకర్ లు జెండాలు ఆవిష్కరించారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు కేసముద్రం ఏరియా కమిటీ అధ్యక్షులు బట్టమేకల రాజు అధ్యక్షతన ఏరియా కమిటీ కార్యదర్శి ఎండి మదర్, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు పిన్నోజు చంద్రమౌళి లు మాట్లాడుతూ 1886న అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల హక్కులకై 8 గంటల పని దినాల కోసం ఉద్యమించి పోరాడి సాధించిన రోజు మేడే. ఈ సందర్భంగా జరిగిన పోరాటంలో అనేకమంది కార్మికులు చనిపోగా కొంతమంది క్షతగాత్రులు అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో సమ్మె చేసి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించిన రోజు. ఆ రోజు చనిపోయిన కార్మికుల రక్తంతో తడిసిన జెండానే ఈ ఎర్రజెండా అని అన్నారు. కేసముద్రం మండలం బిచ్చ నాయక్ తండా పరిధిలోని ఫారెస్ట్ లో ఉపాధి హామీ కార్మికులతో మేడే జెండాను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం ఇనుగుర్తి సంయుక్త మండలాల సబ్ డివిజన్ నాయకులు బట్టు నాగేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేయగా అనంతరం సబ్ డివిజన్ నాయకులు బట్టు వెంకన్న అధ్యక్షతన శివారపు శ్రీధర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మిల్ డ్రైవర్ యూనియన్ నాయకులు ఎస్కే హబీబ్, ఎస్ కే యాకూబ్ పాషా, రావాడ శ్రీనివాస్, యనమల మహేష్, కొంగరి శ్రీను, బొల్లోజు వెంకన్న నవీన్, హమాలి యూనియన్ కేసముద్రం ఏరియా కమిటీ కార్యదర్శి బండారి వెంకన్న, వాంకుడోత్ లాలు, చిట్ల సంజీవ, యాకయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాలను కాపాడుకుందాం

**కేసముద్రం, మే 01**

:మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాలను కాపాడుకుందామని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్, సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ అన్నారు. శుక్రవారం కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించి, పలుచోట్ల ఎర్రజెండాలను ఎగురవేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ సర్కార్ కులాల పేరుతో, మతాల పేరుతో, దేశంలో అరాచక పాలన కొనసాగిస్తుందన్నారు. 99 శాతం ఉన్న పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను పట్టించుకోకుండా ధనవంతులకు వత్తాసు పలుకుతుందన్నారు. అందులో భాగంగానే అనేక సంవత్సరాలు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్మికుల శ్రమను దోచుకుంటుందన్నారు. ఈ లేబర్ కోడ్ల వలన కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలుగా పెంచుతూ కార్మికుల యొక్క పోరాటాన్ని కేంద్ర బిజెపి సర్కార్ అవమానపరచిందన్నారు. మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక చట్టాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వద్దేబోయిన




లక్ష్మీ నరసయ్య, దాసరి సాయిలు, నల్గొండ వెంకన్న, రాజబోయిన శ్రీను, వేల్పుగొండ ఏలియా, కట్కూరి శ్రావణ్, నగేష్, కైక, వీరు నాయక్, జన్ను రాజేందర్, లింగాల శ్రీను, లైసెట్టి భాస్కర్, ఉప్పలయ్య, వెంకన్న, జిలాని, రాజు, తాటికాయల యాకయ్య, సామనపల్లి ప్రవీణ్, కుక్కమూడి బాబు, జన్ను చంటి, భూక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ

**జూబ్లీహిల్స్ ఏసీపీ ముందు హాజరైన కాంగ్రెస్ నేత రావుల మురళి.**

**కేసముద్రం, మే 01**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో పెను సంచలనం సృష్టించిన అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో భాగంగా శుక్రవారం కేసముద్రం మండల కేంద్రం మహబూబాబాద్ జిల్లాకు చెందిన కీలక కాంగ్రెస్ నాయకుడు, జిల్లా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యుడు రావుల మురళికి జూబ్లీహిల్స్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నోటీసులు జారీ చేయగా శుక్రవారం విచారణాధికారుల ముందు హాజరయ్యారు. కేసు మరియు విచారణ వివరాలు: హైదరాబాద్ లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్.243/2024 యు/ఎస్ 166, 409, 427, 201, 120(బి) ఆర్/డబ్ల్యు 34 ఐపిసి సెక్షన్.3 ప్రజా ఆస్తి చట్టం 1985 మరియు సెక్షన్.65, 66,



70 ఆఫ్ ఐటి యాక్ట్ 2000 కేసులో విచారణను పోలీసులు వేగవంతం చేశారు. ఈ విచారణలో భాగంగా, రావుల మురళి హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో అధికారుల ఎదుట హాజరై తన వాంగ్మూలాన్ని సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వ మాజీ రాజకీయ సలహాదారు, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు వేం.నరేందర్ రెడ్డికి ప్రధాన అనుచరుడైన రావుల మురళికి సిట్ నోటీసులు జారీ చేయడంతో, ఆయన జూబ్లీహిల్స్ ఏసీపీ పి.వెంకటగిరి నేతృత్వం లోని విచారణ బృందం ఎదుట హాజరై తన వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రావుల మురళి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రంలోని కీలక నాయకులందరి ఫోన్లను అక్రమంగా ట్యాపింగ్ చేసింది. రాజ్యసభ సభ్యులు వేం.నరేందర్ రెడ్డితో తనకు దశాబ్దాలుగా ఉన్న సన్నిహిత సంబంధం కారణంగా తన ఫోన్ నంబర్‌ను కూడా నిఘా నీడలో ఉంచారు. నా ఫోన్ ద్వారా సుమారు 6 వేల కాల్స్‌ను అధికారులు ట్యాప్ చేసినట్లు విచారణలో వెల్లడైంది. మేము చట్టాన్ని గౌరవిస్తాం, నిజానిజాలను నిగ్గుతేల్చే విచారణ ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని స్పష్టం చేశారు.

# ఆ 15 పోలింగ్ బూత్‌లలో రేపు రీపోలింగ్

**పల్లె వెలుగు మే 1**



ఈసీ కీలక నిర్ణయం పశ్చిమబెంగాల్ లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఎన్నికల అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. మగ్రాహట్ (ఔవర్), డైమండ్ హార్బర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 15 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని శుక్రవారం ఆదేశించింది. పశ్చిమబెంగాల్ లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఎన్నికల అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. మగ్రాహట్ (ఔవర్), డైమండ్ హార్బర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 15 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని శుక్రవారం ఆదేశించింది. పోలింగ్ రోజున ఈ కేంద్రాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని రిటర్నింగ్ అధికారులు, జనరల్ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 29న రెండో దశలో పోలింగ్ జరిగిన నియోజకవర్గాల్లో శుక్రవారమే రీపోలింగ్ జరగనుంది. రీపోలింగ్ జరగనున్న 15 బూత్‌లలో 11 మగ్రాహట్ (ఔవర్) నియోజకవర్గంలో ఉండగా, మిగిలిన 4 డైమండ్ హార్బర్ పరిధిలో ఉన్నాయి. ఇదిలావుంటే ఇదే జిల్లాలోని ఫల్టా అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా దాదాపు 30 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ జరిగే అవకాశం ఉందని ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయ వర్గాలు సూచిస్తున్నాయి. ఫల్టాలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పేరు, గుర్తు పక్కన ఉన్న ఈవీఎం బటన్ పనిచేయడం లేదని వచ్చిన ఫిర్యాదులపై ఈసీఐ సమగ్ర విచారణకు ఆదేశించింది.సుదీర్ఘ విచారణ అనంతరం ఆయన ఫల్టాలోని 30 బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని సిఫార్సు చేసినట్లు సమాచారం. గతంలో ఫల్టా నియోజకవర్గం మొత్తం రీపోలింగ్ జరపాలని బీజేపీ డిమాండ్ చేసింది. ఏప్రిల్ 29న పోలింగ్ జరగడానికి ముందు నుంచే ఇక్కడ తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ మద్దతుదారుల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి.

# పారిశుద్ధ్య మెరుగునకు పటిష్ట చర్యలు : కమిషనర్ చల్లా ఓబులేసు

**త్వరలో 4 వేల డస్ట్‌బిన్‌లు కొనుగోలు**




**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరంలో పారిశుద్ధ్యం మెరుగునకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. శుక్రవారం ఆయన 10వ శానిటేషన్ డివిజన్‌లో మస్టర్ తనిఖీ నిర్వహించారు. బంగారుపేట, రివర్ వ్యూ కాలనీ, కొండారెడ్డి బురుజు వద్ద పూల బజార్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ తొలి ప్రాధాన్యత పారిశుద్ధ్యానికేనని, కార్మికులకు రక్షణ కిట్లు, పనిముట్ల విషయంలో ఎలాంటి రాజీ పడబోమన్నారు. త్వరలో 4,000 డస్ట్‌బిన్‌లు, వాహనాలకు చక్రాలు వంటి పారిశుద్ధ్యానికి అవసరమైన అన్ని సామగ్రిని అందుబాటులోకి తెస్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రతి చెత్త సేకరణ వాహనానికి హానికర వ్యర్థాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కోసం ప్రత్యేక బాక్సులు అమర్చుతున్నట్లు పేర్కొన్నారు.అలాగే కార్మికులకు ఆయిల్, సబ్బులు, చెప్పులు వంటి హెల్త్ కిట్లు త్వరలో అందజేస్తామని తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బంది సమిష్టి కృషితో నగర పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాలని కమిషనర్ కోరారు.అదేవిధంగా కలెక్టరేట్, ప్రభుత్వాసుపత్రి, సి.క్యాంపు ప్రాంతాల బస్‌స్టాప్‌లను కూడా పరిశీలించారు. ట్రాఫిక్ నియంత్రణకు అనుగుణంగా బస్‌స్టాప్‌ల అభివృద్ధిపై చర్యలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎస్ఈ రమణమూర్తి, డీసీపీ వెంకటరమణ, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డీఈఈలు కృష్ణలత, శ్రీనివాసన్, ఏఈ జనార్ధన్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు హుస్సేన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కుల నిర్మాణ చట్టాలు అవగాహన సదస్సు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 1**

ఎమ్మిగనూరు జూనియర్ సివిల్ జడ్జ్ మరియు మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ ఎమ్మెస్ పి, హేమ ఆదేశాల మేరకు నందవరం మండల కేంద్రం నందు సచివాలయం ఆవరణంలో ఈరోజు న్యాయ విజ్ఞాన సదస్సు కార్మిక చట్టాలు మరియు బాల కార్మికుల నిర్మూలన చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రషీదుల్లా మాట్లాడుతూ 14 సంవత్సరాల పిల్లలను స్కూలుకు పంపకుండా వారి చేత పనులు చేయిస్తే బాల్ కార్మిక నిర్మూలన చట్టం కింద పని చేయించుకున్న వాళ్లు కూడా శిక్షార్హులు అవుతారని అన్నారు. కాబట్టి 14 సంవత్సరాల లోపు పిల్లలను ఎవరు కూడా పనిలో పెట్టుకోరాదని తెలియజేశారు. అదేవిధంగా మహిళలకు కూడా మగవారితో పాటు సమానకూలికి సమాన వేతనం ఇవ్వాలని సూచించారు. అలా ఎవరైనా మహిళలకు మగవారితో పాటు సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోతే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకువచ్చని తెలియజేశారు. అదేవిధంగా కార్మిక చట్టాల ప్రకారం ఏ పరిశ్రమలో అయినా లేదా ఏ కూలి పని అయినా 8 గంటల కంటే ఎక్కువ గంటలు పని చేయించుకోరాదని అలా 8 గంటల కంటే ఎక్కువ పని చేయించుకుంటే వారికి అదనపు వేతనం ఇవ్వాలని తెలియజేశారు. ఎవరైనా ఎనిమిది గంటలకంటే ఎక్కువ గంటలు పని చేయించుకొని తక్కువ వేతనం ఇచ్చిన లేదా మహిళలకు మగవారితో పాటు సమాన వేతనం ఇవ్వకుండా మహిళల పట్ల వివక్ష చూపించిన, పనిచేసే కార్మికులకు సౌకర్యాలు కల్పించకపోయినా, పనిచేసే చోట అనారోగ్యానికి గురైనప్పుడు వారికి చికిత్స చేయించకపోయినా లేదా పనిచేసే సమయంలో కార్మికులకు ఏదైనా ప్రమాదం గానీ లేదా చనిపోయిన వారికి ప్రమాద భీమా కల్పించాలని అలా కల్పించని పరిశ్రమల యజమానులపై గాని లేదా ఇండస్ట్రియల్ నిర్వాహకులపై గాని లేబర్ కోర్ట్ ద్వారా గాని, లేదా మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ కు ఫిర్యాదు చేస్తే కార్మికులకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా అనేక కార్మిక చట్టాల గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కె మల్లికార్జున న్యాయవాదులు నబి రసూల్ శ్రీనివాసులు కానిస్టేబుల్ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# అవతాతలకు పింఛన్లు పంపిణీ

**మండల కన్వీనర్ కాశీం వలి**







**నందవరం పల్లె వెలుగు మే 1**

నందవరం మండల పరిధిలోని స్థానిక మాచాపురం గ్రామంలో ఇంటింటి పింఛన్ కార్యక్రమంలో పాల్గొన్న మండల కన్వీనర్ ఖాసీంవలి వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు శాసనసభ్యులు బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మాచాపురం పింఛన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బడేసబ్ గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్**





**నందవరం పల్లె వెలుగు మే 1**

నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్,గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు పాల్గొని కొత్తగా మంజూరైనా పింఛన్ లను అలాగే వితంతులకు,వృద్ధులు,వికలాంగులకు పింఛను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాట మీద నిలబడే ప్రభుత్వం అని అధికారం లోకి వచ్చిన వెంటనే నాలుగు వేలు పింఛన్ ఇంటింటికి వెళ్లి ఇస్తున్నారని రాష్ట్ర సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కదుబూరి,చాకలి రామకృష్ణ,పంచాయతి సెక్రటరీ రవి,ఎంపిఈఓ ప్రశాంతి సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వాతావరణ కేంద్రం శుభవార్త

**తెలంగాణ, ఏపీలో మూడు రోజులపాటు వర్షాలు**



మండే ఎండలతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లటి కబురు చెప్పింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో రాబోయే మూడు రోజులపాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రస్తుతం దక్షిణ కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మున్నార్ గల్ఫ్ వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఈ ఉపరితల ద్రోణి విస్తరించి ఉన్నట్టు వెల్లడించింది.ముఖ్యంగా గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన వానలు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఏపీలోని దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది.వర్షాలు పడే అవకాశం ఉన్నప్పటికీ కొన్నిచోట్ల వేడి, తేమతో కూడిన అసౌకర్య వాతావరణం కూడా కొనసాగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# మే డే సందర్భంగా కార్మికుల ఆధ్వర్యంలో అవగాహన హక్కులపై పోరాటం సందర్భంగా





**రంగారెడ్డి రాజేంద్రనగర్ పల్లె వెలుగు ప్రతినిధి:**

రాజేంద్రనగర్ మండలం పరిధిలో సిఐటియు. సిపిఎం పార్టీ జెండాలు కలిపి మొత్తం 30 ఎగరవేయడం జరిగింది. అందులో 27 జెండాలు సిఐటియు మూడు జెండాలు పార్టీ జెండాలు ఎగుర వేయడం జరిగింది. సిఐటియు జెండాలు సిఐటియు జిల్లా కార్యాలయం ముందు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ గారు జిల్లా కార్యాలయం జెండాను ఆవిష్కరించి సందేశం ఇవ్వడం జరిగింది డివిజన్ కన్వీనర్స్ పిసికే భాస్కర్ బచ్చలకూర స్వామి. చుక్క మోహన్ కాలే రాజు బుష్పాక వెంకటయ్య జిల్లా కమిటీ సభ్యులు కవిత పార్వతి సీనియర్ నాయకులు ఎన్ జంగయ్య కొన్ని సెంటర్లో కార్మికులు ఎగరవేయడం జరిగింది సిపిఎం పార్టీ జెండాలు జిఎం గట్టయ్య సీఎం కురుమయ్య కాలే రాజు మండలంలో పలు బస్తిలో ఎగరవేయడం జరిగింది. మండలంలో రెండు బైక్ ర్యాలీలు నిర్వహించడం జరిగింది ఒక బైక్ ర్యాలీ చుక్క మోహన్ జండా ఊపి ప్రారంభించారు ఈ ర్యాలీ రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో జరిగింది .... కాటేదాన్ క్లస్టర్ లో జెండా ఆవిష్కరణ అనంతరం క్లస్టర్ పారిశ్రామిక ప్రాంతంలో జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు ఈ ర్యాలీ పారిశ్రామిక క్లస్టర్పరిధిలో జరిగింది అనంతరం శివరాంపల్లి రెడ్యానాయక్ అధ్యక్షతన నిర్వహించిన సభ మరియు రాజేంద్రనగర్ బుద్వేల్ లో బచ్చలకూర స్వామి నిర్వహించిన సభ లల్లో సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్ర కుమార్లి పాల్గొని వారి ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కులను హరిస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలి మే డే స్ఫూర్తితో పోరాటానికి ముందుకు రావాలి కేంద్ర ప్రభుత్వం లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కాలరాస్తూ పాలిస్తుంది కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తుంది దీనిని తరిమి కొట్టడానికి మనమందరం ఏకమై 29 కార్మిక చట్టాలని పెరిగిన ధరలు కనుగుణంగా మార్చి సాధించుకోవాలి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను రద్దు చేసేంతవరకు కార్మికులు ఏకమై నిరంతరం పోరాటంలోకి సిద్ధం కావాలి 8 గంటల పని దినాన్ని కాలరాస్తూ 12 గంటల పని దినాన్ని అమలు చేస్తున్న విధానాన్ని తిప్పికొడుతూ ఎన్ని గంటల పని దినాన్ని సాధించుకోవాలి భారతదేశానికి స్వతంత్రం రాకముందు ఉన్నటువంటి బ్రిటిష్ పాలనను భారతదేశంలో బిజెపి ప్రభుత్వం అమలు చేయడం కోసం ప్రయత్నం చేస్తూ అమలుపరుస్తుంది 1886 మే నెలలో చికాగో నగరంలో హే మార్కెట్లో ఎన్ని గంటల పని దినం కోసం ఎంతోమంది అమరులై సాధించుకున్నటువంటి పని దినాన్ని తుంగలో తొక్కుతుంది కేంద్ర ప్రభుత్వం దాన్ని అమలు చేసేంతవరకు ఎలాంటి పోరాటానికైనా మనమందరం సిద్ధం కావాలి 140 మే డే ను స్మరించుకుంటూ పోరాట దిశగా ఈ మేడే స్ఫూర్తితో గతంలోనే 42 దేశాలలో అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ ఏర్పడి 8: గంటల పని దినాన్ని ఆ రోజుల్లోనే ప్రకటించింది కానీ పెట్టుబడిదారీ వర్గం బడా కార్పొరేట్ సంస్థలు కాంట్రాక్టర్లు వంద రూపాయలు అనేక పోరాటాలు చేసి సాధించుకున్నటువంటి హక్కులను అరెస్టు శ్రమదోపిడి చేస్తున్నారు కేంద్రంలో బిజెపి ఈజీ యాప్ డూయింగ్ బిజినెస్ తో అంబానీ ఆదాని లాంటివి పెట్టుబడిదారులు నిరాటకంగా దేశ సంపదను దోచుక తింటూ గిరిజనులను రైతులను కార్మికులని సంపద దోచుక తింటున్నారు బిజెపి ప్రభుత్వం దానికి సహకరిస్తుంది నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చింది వారి మేలుకొరకే కాబట్టి అనేక రంగాల్లో పనిచేస్తున్నటువంటి కార్మికులు ఉపాధి హామీ పథకంలో తెచ్చిన వికసిప్ట్ భారత్ శ్రీరామ్ జి చట్టాన్ని రద్దు చేసేంతవరకు కార్పొరేట్ అనుకూల జాతీయ బిల్లును రద్దు చేయాలి 2025 విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి జిహెచ్ఎంసి. స్కీం వర్కర్స్ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు. హమాలి. ట్రాన్స్పోర్ట్ భవన నిర్మాణ ప్రైవేటు విద్యాసంస్థ షాపింగ్ కాంప్లెక్స్ కార్మికులందరికీ 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి సంక్షేమ బోర్డు ద్వారా వారికి వారి కుటుంబ సభ్యులకు వారి పిల్లల అభివృద్ధి కోసం సంక్షేమ బోర్డు ద్వారా నిధులు కేటాయించాలి కార్మికులందరికీ 10 వేల రూపాయలు పింఛన్ సౌకర్యం కల్పించాలి కార్మికులందరూ తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడే ముందుకు రావాలి నిరంతరం ఈ ప్రాంతంలో సిఐటియు ముందుండి పనిచేస్తుంది పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలని మరిచి కాలయాపన చేస్తుంది ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి వాగ్దానాలన్నీ అమలు చేసి కార్మికులందరికి ఇచ్చినటువంటి కనీస వేతనం 26 వేల రూపాయలు కార్మికులని పర్మనెంట్ కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఇతర సమస్యలన్నీ పరిష్కారం చేయాలి లిలేని పక్షంలో అందరూ ఆందోళన పోరాటాలకు సిద్ధం కావాలని డిమాండ్ చేయడం జరిగింది నోయిడా కార్మికులకు మద్దతుగా కార్మికుల నుండి సభలలో విరాళాలు సేకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ టీచర్స్ యూనియన్ నాయకులు సురేష్ సార్ ప్రజా సంఘాల నాయకులు నరసింహ నర్సింగ్ రావు అనేక రంగాల కార్మికులు పాల్గొనడం జరిగింది.

# ఈ ఏడాది ఎల్‌నినో హెచ్చరిక

**పల్లె వెలుగు మే 1**

ఈ ఏడాది వేసవి ఎండలు ఏప్రిల్‌లోనే ఠారెత్తించడానికి వాతావరణ మార్పులే హేతువుగా ప్రపంచ స్థాయి అధ్యయన సంస్థలు కుండబద్దలు కొడుతున్నాయి. ఈ వారం చివరిలో ప్రపంచంలో అధిక వేడిమి నమోదైన 20 పెద్ద నగరాల్లో 19 మన దేశంలోనే ఉండటం ద్వారా వాతావరణ మార్పులు ఇక్కడ ఎక్కువ ప్రభావం లచూపుతున్నట్లు అర్థమవుతుంది. ఈశాన్య, పశ్చిమ హిమాలయ ప్రాంతంలో మినహా తతిమ్మా దేశం మొత్తం 40- 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేడిమి, వడగాలులు, ఉక్కపోతలతో ప్రజలు కుతకుత ఉడికిపోతున్నారు. తూర్పు, మధ్య పసిఫిక్ సముద్ర ఉపరితలం వేడెక్కి ఎల్‌నినో ఏర్పడుతున్నట్లు వాతావరణ సంస్థలు ముందు నుంచే హెచ్చరించాయి. ఏప్రిల్- జూలై మధ్య ఎల్‌నినో ఏర్పడి అక్టోబర్–ఫిబ్రవరి మధ్య బలపడనుంది. ఇంటర్నేషనల్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ క్లెయిమెట్ అండ్ సొసైటీ ప్రకారం సంవత్సరం మధ్యలో ఎల్‌నినో ఏర్పడటానికి 70 శాతం అవకాశం ఉంది. ఇది మిగిలిన సంవత్సరం మొత్తం కొనసాగుతుంది. ఈ అంచనా మేరకు ఏడాది మొత్తం ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. 149 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ మెగా ఎల్‌నినో ప్రపంచంలో 4 శాతం జనాభాను తుడిచిపెట్టినట్లు చరిత్ర చెబుతోంది. వేడిమి కీలక ఆర్థిక రంగాలను దెబ్బతీస్తుందని గత అనుభవాలు తెలియజేస్తున్నాయి. ఐరాస ఆహార, వ్యవసాయ సంస్థ, ప్రపంచ వాతావరణ సంస్థ సంయుక్తంగా ప్రకటించిన అధ్యయనం ప్రకారం 2022లో



నెలకొన్న తీవ్ర వేడిమితో దేశంలో ప్రధాన ఆహార పంట గోధుమ ఉత్పత్తి 9–34 శాతం తగ్గింది. ఆహారోత్పత్తులన్నింటిలోనూ ఇటువంటి ప్రభావమే కనిపించింది. ఇప్పటికి వెలువడిన వాతావరణ అంచనాలు వాస్తవరూపం దాలిస్తే, ముందు ముందు మరిన్ని సవాళ్లు ఎదురవుతాయి. రానున్న ఖరీఫ్, రబీలో సాధారణ స్థాయి కంటే తక్కువగా రుతుపవనాల ప్రభావం ఉంటుందన్న సంకేతాలు, పంటల సాగు, దిగుబడులపై ప్రతికూల ప్రభావం కలిగిస్తాయి. యుద్ధం పశ్చిమాసియాలో సంక్షోభాన్ని తెచ్చిపెట్టింది. చమురు, గ్యాస్ కొరత నానాటికీ తీవ్రమవుతోంది. ఈ పరిస్థితులు ఎరువుల ఉత్పత్తి, సరఫరాకు ఆటంకంగా ఉండబోతున్నాయి. ఎరువుల ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. మామూలు రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఎరువులకు కొరత ఏర్పడి రైతులు రోడ్డెక్కాల్సి వచ్చింది. ఎల్‌నినో, యుద్ధం సమస్యను ఇంకా తీవ్రం చేస్తాయనడానికి పెద్ద అధ్యయనాల అవసరం ఉండదు. ఒక్క వ్యవసాయ రంగమే కాదు ఇంధన రంగాన్నీ సునిశితంగా పరిశీలించాల్సిన అగత్యం ఉంది. గత వారం దేశంలో విద్యుత్ డిమాండ్ 256.1 గిగావాట్ల గరిష్ట స్థాయికి చేరింది. 2022 కరోనా మహమ్మారి అనంతరం ఇంధన డిమాండ్, ఎల్‌నినో ప్రభావంతో తీవ్రమయ్యే గ్రీష్మ తాపంతో కలిపి బొగ్గు సంక్షోభాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నది నిపుణుల సూచన. వడ గాలులు ఆహార భద్రత, ఆరోగ్యం, ఇంధన రంగాలను దెబ్బతీసేంత శక్తివంతమైనవి. ఆ ప్రభావాలు కచ్చితంగా దేశ ఆర్థిక పురోగతిని తగ్గిస్తాయి. వికసిత భారత్ వెలుగులో రాబోయే ఐదేళ్లకూ దేశ ఆర్థిక వృద్ధి ఏడాదికి కనీసం పది శాతం ఉండాలని మోడీ ప్రభుత్వం ఊహలకు పోతుండగా, మామూలు పరిస్థితుల్లోనే అంత సీన్ లేదని, 6–7 శాతం లోపేనని పలు రేటింగ్ సంస్థలు పదే పదే నొక్కివక్కాణిస్తున్నాయి. ఎల్‌నినో, పశ్చిమాసియా ఉద్రిక్త పరిస్థితులు తోడైతే మన ఆర్థిక వృద్ధి ఇంకా తగ్గుతుంది. జిడిపి గణాంకాలను పక్కనపెట్టి మోడీ ప్రభుత్వం ఎల్‌నినో, యుద్ధం పరిస్థితులను ఎదుర్కోడానికి పక్కా కార్యాచరణతో ముందుకు రావాలి. ఆహార సరఫరాకు పటిష్ట ప్రణాళికలు రచించాలి. రాష్ట్రాలను ఆ దిశగా సన్నద్ధం కావించి అత్యవసరంగా నిధులివ్వాలి. రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం ఉంటుందని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారే తప్ప, సన్నద్ధతపై అంతగా పట్టించుకోలేదని క్షేత్ర స్థాయి పరిస్థితులు తెలుపుతున్నాయి. కేంద్రంపై ఒత్తిడి చేసి తగిన నిధులు సాధించి ప్రజల బతుకులకు రక్షణ కల్పించి భరోసా నింపాలి.

# అశేష త్యాగాల చరిత్ర మేడే పోరాటం

**పల్లె వెలుగు మే 1**



మానవజాతి చరిత్రలో కష్టజీవుల గతిని వర్గ పోరాటం మార్చింది. 8 గంటల పని దినం కోసం సాగిన పోరాట క్రమమే కార్మిక వర్గానికి సోషలిజం సాధించింది. పెట్టుబడిదారీ విధానానికి చరమగీతం పాడింది. 'మేడే' సందర్భంగా తక్షణ డిమాండ్లకు పరిమితం కాకుండా అంతిమ సోషలిస్టు లక్ష్యం గురించి కార్మికవర్గానికి వివరించాలి. 1866-86ల మధ్య కార్మిక వర్గపు ఉద్యమాలపై తీవ్ర నిర్బంధం సాగింది. కార్మికవర్గం సామూహిక హత్యలు, ఉరితీతలకు గురైంది. 1871 నాటికి పారిస్ కమ్యూన్‌తో కార్మికవర్గ తిరుగుబాట్లు ఉన్నత స్థాయికి చేరాయి. 8 గంటల పని దినం కోసం 1886 మే1 నుంచి సమ్మె చేయాలని అమెరికా, కెనడాల ట్రేడ్ యూనియన్‌లు నిర్ణయించాయి. 8 గంటల పని దినం కోసం జరుగుతున్న ఉద్యమాలను అణచడం పెట్టుబడిదారులకు సాధ్యం కాలేదు. అమెరికాలోని చికాగో నగరంలో 'హే మార్కెట్' ఘటన 8 గంటల ఉద్యమంలో పెద్ద మలుపు. చికాగోలో వేలాది మంది కార్మికుల సమ్మె సమరశీలంగా సాగింది. పోలీసుల దౌర్జన్యానికి మే 3న ఆరుగురు కార్మికులు ఆహుతయ్యారు. ఎందరో గాయపడ్డారు. మే 4న ప్రశాంతంగా జరుగుతున్న ప్రదర్శనపై పోలీసులు దాడి చేశారు. ఆ ఘర్షణలో నలుగురు కార్మికులు నేలకొరిగారు. కార్మిక నాయకులపై అక్రమ కేసులు బనాయించి ఉరికంబాలకు ఎక్కించారు. అనేక మంది నాయకులకు దీర్ఘకాలం జైలు శిక్షలు విధించారు. ఈ ఘటన ప్రపంచ కార్మిక వర్గాన్ని కుదిపివేసింది. ఈ ఘటన తర్వాత అడవిలో దావానలం లాగా 8 గంటల పనిదినం ఉద్యమం ప్రపంచమంతా విస్తరించింది. 1890 మేడే నాడు స్పెయిన్, బ్రిటన్‌లలో లక్షలాది మందితో ప్రదర్శనలు జరిగాయి. 'బార్సిలోనా'లో లక్ష మందితో ప్రదర్శన జరిగింది. జర్మనీ, ఫ్రాన్స్, డెన్మార్క్‌లలో కొన్ని నగరాల్లో అనేక ఫ్యాక్టరీల్లో సమ్మెలు చేసి అంతర్జాతీయ దినం పాటించారు. వియన్నా ప్రదర్శనలో లక్ష మంది పాల్గొన్నారు. యూరప్ లోని బుడాపెస్ట్‌లో 60 వేలు, మార్సెల్స్‌లో 50 వేల మంది, ప్రేగ్‌లో 35 వేల మంది కార్మికులు పాల్గొన్నారు. జర్మనీలో జరిగిన మేడే ప్రదర్శన 3 లక్షల మందితో అత్యంత ఉత్సాహంగా జరిగిందని బెబెల్‌కు ఏంగెల్స్ రాసిన లేఖలో పేర్కొన్నారు. వందలాది మంది కార్మికుల రక్త తర్పణలో కార్మికవర్గం 8 గంటల పని దినాన్ని సంపాదించింది. కాని పాలకులు నేడు ప్రాథమికమైన పని గంటల హక్కునే ధ్వంసం చేస్తున్నారు. ఇతర కార్మిక హక్కులన్నీ కబళిస్తున్నారు. కార్మిక హక్కులను కాపాడుకోవడానికి ఏ పోరాటానికైనా సిద్ధం కావాల్సి ఉంది. తరాల నుంచి సాధించుకున్న హక్కులను ఎటువంటి త్యాగాలైనా చేసి కాపాడుకోవడమే కార్మికవర్గ చరిత్ర. నోయిడా పోరాటం 2026 ఫిబ్రవరిలో హర్యానా లోని పానిపట్, బరౌని ప్రాంతంలో ఎల్ అండ్ టి కార్మికులు కనీస వేతనాలు పెంచాలని కోరుతూ, 12 గంటల పని పద్ధతిని వ్యతిరేకిస్తూ, ఉద్యోగ భద్రతకై నిరవధిక సమ్మె చేశారు. ఆ ఉద్యమాన్ని ఆపడం యాజమాన్యం, ప్రభుత్వ తరం కాలేదు. ఏప్రిల్ 13 నాటికి ఈ ఉద్యమ దావానలం నోయిడా ప్రాంతానికి విస్తరించి వేలాది మంది కార్మికులు నార్తన్ కాపిటల్ రీజియన్ (ఎన్.సి.ఆర్) జాతీయ రహదారి 24ని స్తంభింపజేశారు. కార్మికులకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం నెలకు రూ.11 వేలుగా ఉంది. హర్యానాలో ఇటీవల పోరాటాల ఫలితంగా జీతాలు నెలకు రూ.3 వేలు పెంచారు. ప్రతి పరిశ్రమలో పర్మినెంట్ కార్మికులు లేకుండా కాంట్రాక్ట్ కార్మికులతో కీలకమైన ఆపరేషన్, మెయింటనెన్స్ పనులు చేయిస్తున్నారు. కాని గత 15 సంవత్సరాల నుంచి జీతాలు పెంచకపోవడంతో కార్మికుల్లో తీవ్రమైన అసంతృప్తి నెలకొన్నది. ఉత్తర భారతదేశంలో గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో ఒకేసారి బ్లాక్‌లో అనేక రెట్లు ధరలు పెంచారు. పెట్రోలియం ధరలు ప్రభుత్వమే పెంచడంతో అన్ని వస్తువుల ధరలూ పెరిగాయి. బిజెపి డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు కార్మికుల ఆగ్రహాన్ని లెక్క చేయకుండా నిర్బంధాన్ని ప్రయోగించాలని నిర్ణయించాయి. కార్మికుల్లో ఉగ్రవాదులు, పాకిస్తాన్ ఏజెంట్లు ఉన్నారని పెద్ద ప్రచారం చేస్తున్నారు. ఇది పచ్చి అబద్ధం. గ్రామాలపై విరుచుకుపడి 400 మందికి పైగా కార్మికులను అరెస్టు చేశారు. పోలీసులు బీభత్సం సృష్టించారు. ఢిల్లీ, యు.పి లలో సిఐటియు నాయకులను గృహ నిర్బంధం చేశారు. సంఘాలతో నిమిత్తం లేకుండా ఈ పోరాటం సాగుతున్నది. సంఘటితం చేయడానికి సిఐటియు కృషి చేస్తున్నది. సిపిఎం, సిఐటియు ఆలిండియా నాయకత్వం ప్రత్యక్షంగా పోరాటాల్లో పాల్గొన్నారు. సిఐటియు ఆలిండియా కమిటీ దేశవ్యాప్తంగా సంఘీభావం తెలియజేయాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చింది. లేబర్‌కోడ్స్‌తో ఇప్పటి వరకూ కార్మికవర్గానికి ఉన్న బేరసారాల పద్ధతిని అమలు చేయడానికి నిరాకరిస్తున్నారు. స్వాతంత్ర్య పోరాటంలోని నాయకులు అనేక మంది ట్రేడ్ యూనియన్ నాయకులుగా పనిచేశారు. బాల గంగాధర్ తిలక్ బొంబాయి కార్మిక నాయకుడిగా ఉన్నారు. ఆయన 'కేసరి' పత్రికలో బ్రిటీష్ ప్రభుత్వాన్ని విమర్శించినందుకు మూడేళ్లు శిక్ష విధించింది. దీనికి నిరసనగా బొంబాయి కార్మికులు మూడు రోజులు సమ్మె చేశారు. జ్యోతిబసు కలకత్తా రైల్వే నాయకుడిగా పని చేశారు. పి.సుందరయ్య మద్రాస్ ప్రింటింగ్ కార్మికుల నాయకుడిగాను, వి.వి.గిరి చిట్టివలస కార్మిక నాయకుడిగా పని చేశారు. గతంలో ట్రేడ్ యూనియన్ చట్టం 1926 ప్రకారం 50 శాతం మంది ఆఫీసు బేరర్లు, కార్మికులు కాని నాయకులు ఉండవచ్చు. కాని లేబర్‌కోడ్స్‌లో దీన్ని మార్చింది. బయటి నాయకులను అనేక కంపెనీల యాజమాన్యాలు చర్చలకే రానివ్వడం లేదు. బ్రిటీష్ కాలంలో కార్మిక సంఘాలతో చర్చలు జరపకపోతే కార్మికుల ఆగ్రహం కట్టలు తెంచుకునేది. కార్మిక సంఘాలు మాత్రమే కార్మికులను నియంత్రణ చేయగలిగేవి. అందుకోసం ట్రేడ్ యూనియన్ చట్టం 1926 లోనే వచ్చింది. లేబర్‌కోడ్స్ ప్రకారం యూనియన్ గుర్తింపునకు 51 శాతం మంది కార్మికులు సభ్యులుగా ఉండాలి. ఇప్పటి వరకూ ఉన్న సింపుల్ మెజార్టీ పోయింది. యూనియన్ రిజిస్ట్రేషన్‌కు 10 శాతం మంది కార్మికులు సభ్యులుగా ఉండాలనే నిబంధన యూనియన్‌లు ఏర్పడకుండా అడ్డుపడుతున్నది. సరళీకరణ విధానాలు వచ్చినప్పటి నుంచి యూనియన్‌లు లేకుండా చేయాలనే ప్రభుత్వ విధానం నేడు తారాస్థాయికి చేరింది. ఉన్న హక్కులు కోల్పోవడానికి కార్మికవర్గం ఎన్నడూ సిద్ధం కాదు. ఈ విషయాలపై ముందు కార్మికవర్గం చైతన్యం కావాలి. సంఘటితం చేయడానికి సిఐటియు కృషి చేస్తున్నది. సిపిఎం, సిఐటియు ఆలిండియా నాయకత్వం ప్రత్యక్షంగా పోరాటాల్లో పాల్గొన్నారు. సిఐటియు ఆలిండియా కమిటీ దేశవ్యాప్తంగా సంఘీభావం తెలియజేయాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చింది. లేబర్‌కోడ్స్‌తో ఇప్పటి వరకూ కార్మికవర్గానికి ఉన్న బేరసారాల పద్ధతిని అమలు చేయడానికి నిరాకరిస్తున్నారు. స్వాతంత్ర్య పోరాటంలోని నాయకులు అనేక మంది ట్రేడ్ యూనియన్ నాయకులుగా పనిచేశారు. బాల గంగాధర్ తిలక్ బొంబాయి కార్మిక నాయకుడిగా ఉన్నారు. ఆయన 'కేసరి' పత్రికలో బ్రిటీష్ ప్రభుత్వాన్ని విమర్శించినందుకు మూడేళ్లు శిక్ష విధించింది. దీనికి నిరసనగా బొంబాయి కార్మికులు మూడు రోజులు సమ్మె చేశారు. జ్యోతిబసు కలకత్తా రైల్వే నాయకుడిగా పని చేశారు. పి.సుందరయ్య మద్రాస్ ప్రింటింగ్ కార్మికుల నాయకుడిగాను, వి.వి.గిరి చిట్టివలస కార్మిక నాయకుడిగా పని చేశారు. గతంలో ట్రేడ్ యూనియన్ చట్టం 1926 ప్రకారం 50 శాతం మంది ఆఫీసు బేరర్లు, కార్మికులు కాని నాయకులు ఉండవచ్చు. కాని లేబర్‌కోడ్స్‌లో దీన్ని మార్చింది. బయటి నాయకులను అనేక కంపెనీల యాజమాన్యాలు చర్చలకే రానివ్వడం లేదు. బ్రిటీష్ కాలంలో కార్మిక సంఘాలతో చర్చలు జరపకపోతే కార్మికుల ఆగ్రహం కట్టలు తెంచుకునేది. కార్మిక సంఘాలు మాత్రమే కార్మికులను నియంత్రణ చేయగలిగేవి. అందుకోసం ట్రేడ్ యూనియన్ చట్టం 1926 లోనే వచ్చింది. లేబర్‌కోడ్స్ ప్రకారం యూనియన్ గుర్తింపునకు 51 శాతం మంది కార్మికులు సభ్యులుగా ఉండాలి. ఇప్పటి వరకూ ఉన్న సింపుల్ మెజార్టీ పోయింది. యూనియన్ రిజిస్ట్రేషన్‌కు 10 శాతం మంది కార్మికులు సభ్యులుగా ఉండాలనే నిబంధన యూనియన్‌లు ఏర్పడకుండా అడ్డుపడుతున్నది. సరళీకరణ విధానాలు వచ్చినప్పటి నుంచి యూనియన్‌లు లేకుండా చేయాలనే ప్రభుత్వ విధానం నేడు తారాస్థాయికి చేరింది. సంఘటితం చేయడానికి సిఐటియు కృషి చేస్తున్నది. సిపిఎం, సిఐటియు ఆలిండియా నాయకత్వం ప్రత్యక్షంగా పోరాటాల్లో పాల్గొన్నారు. సిఐటియు ఆలిండియా కమిటీ దేశవ్యాప్తంగా సంఘీభావం తెలియజేయాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చింది. లేబర్‌కోడ్స్‌తో ఇప్పటి వరకూ కార్మికవర్గానికి ఉన్న బేరసారాల పద్ధతిని అమలు చేయడానికి నిరాకరిస్తున్నారు. స్వాతంత్ర్య పోరాటంలోని నాయకులు అనేక మంది ట్రేడ్ యూనియన్ నాయకులుగా పనిచేశారు. బాల గంగాధర్ తిలక్ బొంబాయి కార్మిక నాయకుడిగా ఉన్నారు. ఆయన 'కేసరి' పత్రికలో బ్రిటీష్ ప్రభుత్వాన్ని విమర్శించినందుకు మూడేళ్లు శిక్ష విధించింది. దీనికి నిరసనగా బొంబాయి కార్మికులు మూడు రోజులు సమ్మె చేశారు. జ్యోతిబసు కలకత్తా రైల్వే నాయకుడిగా పని చేశారు. పి.సుందరయ్య మద్రాస్ ప్రింటింగ్ కార్మికుల నాయకుడిగాను, వి.వి.గిరి చిట్టివలస కార్మిక నాయకుడిగా పని చేశారు. గతంలో ట్రేడ్ యూనియన్ చట్టం 1926 ప్రకారం 50 శాతం మంది ఆఫీసు బేరర్లు, కార్మికులు కాని నాయకులు ఉండవచ్చు. కాని లేబర్‌కోడ్స్‌లో దీన్ని మార్చింది. బయటి నాయకులను అనేక కంపెనీల యాజమాన్యాలు చర్చలకే రానివ్వడం లేదు. బ్రిటీష్ కాలంలో కార్మిక సంఘాలతో చర్చలు జరపకపోతే కార్మికుల ఆగ్రహం కట్టలు తెంచుకునేది. కార్మిక సంఘాలు మాత్రమే కార్మికులను నియంత్రణ చేయగలిగేవి. అందుకోసం ట్రేడ్ యూనియన్ చట్టం 1926 లోనే వచ్చింది. లేబర్‌కోడ్స్ ప్రకారం యూనియన్ గుర్తింపునకు 51 శాతం మంది కార్మికులు సభ్యులుగా ఉండాలి. ఇప్పటి వరకూ ఉన్న సింపుల్ మెజార్టీ పోయింది. యూనియన్ రిజిస్ట్రేషన్‌కు 10 శాతం మంది కార్మికులు సభ్యులుగా ఉండాలనే నిబంధన యూనియన్‌లు ఏర్పడకుండా అడ్డుపడుతున్నది. సరళీకరణ విధానాలు వచ్చినప్పటి నుంచి యూనియన్‌లు లేకుండా చేయాలనే ప్రభుత్వ విధానం నేడు తారాస్థాయికి చేరింది. సంఘటిత శక్తితో ఉన్నత పోరాటాలు చేయడానికి యావత్తు కార్మిక వర్గం సిద్ధం కావాలి.

# తీరు మారకుంటే కమీషన్ నిలిపివేస్తాం –కలెక్టర్ త్రిపాఠి

**భీమ్‌గల్, పల్లె వెలుగు మే 1**

పల్లికొండలో కేంద్రాన్ని సందర్శించిన ఇలా త్రిపాఠి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తమ తీరు మార్చుకోకుంటే కమీషన్ నిలిపివేస్తామని, వచ్చే సీజన్ నుంచి సెంటర్ కేటాయించబోమని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మంగళవారం ఆమె మండలంలోని పల్లికొండలో ఐకేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి వివరాలను సక్రమంగా నమోదు చేయకపోవడం, రిజిస్టర్ అందుబాటులో లేకపోవడం వంటి లోపాలను గుర్తించిన కలెక్టర్ కేంద్రం నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడంలేదని ఏపీఎంకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల ప్రయోజనాలతో ముడివడిన అంశాల్లో విధుల్లో నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు. రైతులు ఏ దశలోనూ నష్టపోకుండా చూడాలి. కేంద్రాలకు ధాన్యం తెచ్చిన రైతులతో కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మాయిశ్చర్ యంత్రం ద్వారా కలెక్టర్ స్వయంగా తేమ శాతాన్ని పరిశీలించారు. తరుగు, కోత వంటివి లేకుండా రైతులు ఏ దశలోనూ నష్టపోకుండా పక్కాగా పర్యవేక్షించాలని నిర్వాహకులకు సూచించారు. వాతావరణ పరిస్థితుల గురించి ముందస్తుగానే రైతులకు వివరాలు తెయజేస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు. ట్రక్ షీట్‌లను వెంటదివెంట తెప్పించుకుంటూ ట్యాబ్ ఎంట్రీలను వేగంగా జరిపించాలన్నారు. తహసీల్దార్, వ్యవసాయాధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరు తెన్నులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.

# దొడ్డు రకం కొనుగోళ్లు షురూ


**పల్లె వెలుగు మే 1**



దొడ్డు రకం వడ్ల కొనుగోళ్లపై అధికార యంత్రాంగం ఎట్టకేలకు స్పందించింది. ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం, దొడ్డు వడ్ల సేకరణపై స్తబ్ధత ఏర్పడడం, ప్రభుత్వం పట్టించుకోక పోవడం, మిల్లర్లు దొడ్డు ధాన్యం దించుకోక పోవడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన అధికారులు. ఆన్‌లైన్ ట్రక్‌షీట్, లారీలకు జీపీఎస్ విధానం అమలు. కొనుగోలుదారులతోపాటు రైతులకు అవస్థలు. లారీలు రాక ధాన్యం తరలింపులో జాప్యం మోర్తాడ్, ఏప్రిల్ 29: దొడ్డు రకం వడ్ల కొనుగోళ్లపై అధికార యంత్రాంగం ఎట్టకేలకు స్పందించింది. ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం, దొడ్డు వడ్ల సేకరణపై స్తబ్ధత ఏర్పడడం, ప్రభుత్వం పట్టించుకోక పోవడం, మిల్లర్లు దొడ్డు ధాన్యం దించుకోక పోవడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో రైతుల ఇబ్బందులపై నమస్తే తెలంగాణ జిల్లా పేజీలో ఈ నెల 26న 'దొడ్డురకండరైతుకు నరకం' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి అధికారులు స్పందించి దొడ్డు రకం వడ్లను కొనుగోలు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అంతకు ముందు కొనుగోలు చేసిన దొడ్డు వడ్లను రైస్‌మిల్లులకు పంపించిన రైస్‌మిల్లర్లు లారీల్లోనే ధా న్యాన్ని ఉంచడం వాటిని దించుకోకపోవడం ఇప్పటి వరకు జిల్లాలో దాదాపు 300 లారీలు ఖాళీ చేయకుండా ఉండే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో అధికారులు స్పందించి స మావేశాన్ని ఏర్పాటు చేసి దొడ్డు రకం వడ్లను బాయిల్డ్ రైస్‌మిల్లులకు కేటాయించాలని నిర్ణయం తీసుకోవడం, అం దుకు రైస్‌మిల్లర్లు అంగీకరించడంతో దొడ్డురకం వడ్ల కొను గోలుకు మంగళవారం సాయంత్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చా రు. దీంతో కొనుగోలు కేంద్రాల్లో దొడ్డురకం వడ్ల కొనుగోలు ప్రా రంభమైంది. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్ ట్రక్‌షీట్, లారీలకు జీపీఎస్ విధానంతో అవస్థలు. వడ్ల కొనుగోలు విషయంలో ప్రభుత్వం పెట్టిన కొత్త నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులకు అవస్థలు తప్పేలా లేదు. ఇంతకు ముందు రైతులు ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురాగానే మ్యాన్‌వల్ ట్రక్‌షీట్ తయారు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసేవారు. కానీ ప్రస్తుతం కచ్చితంగా ఆన్‌లైన్‌లో అప్పటికప్పుడు నమోదు చేయాల్సి ఉంటుంది. రైతుకు వచ్చిన పిన్‌న ంబర్ చెప్పాల్సి ఉంటుంది. ఈవిధంగా కొన్ని చోట్ల సర్వర్ ప్రాబ్లమ్, సిగ్నల్ సమస్యలతో ఇబ్బందులు తప్పడం లేదని కొనుగోలుదారులు వాపోతున్నారు. ధాన్యం కొనుగోళ్లు పూర్తయిన తర్వాత ఆన్‌లైన్‌లోనే ఏ రైస్‌మిల్లుకు తరలించాలో అలాట్‌మెంట్ అయిన రైస్‌మిల్లుకే ధాన్యాన్ని తరలించాలి. ఒకవేళ దూర ప్రాంతపు రైస్‌మిల్లు అలాటయితే అక్కడి వరకు ధాన్యాన్ని తరలించాల్సి ఉంటుంది. గతంలో ఈ విధానం లేదు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన ప్రాంతానికి దగ్గరగా ఉన్న రైస్‌మిల్లులకు ధాన్యాన్ని తరలించే వారు. దీంతో సమయం, ఖర్చు ఆదా అయ్యేవి. కానీ ఇప్పుడు ధాన్యాన్ని తరలించే లారీకి జీపీఎస్ విధానాన్ని ఏర్పాటు చేశారు. తప్పనిసరిగా ధాన్యాన్ని తరలించే వాహనం జీపీఎస్ ఏర్పాటు ఉండి తీరాల్సిందే లేకపోతే ఆ లారీలో ధాన్యాన్ని తరలించ బోరు. ఈకారణంగా లారీల కొరత కూడా ఏర్పడే అవకాశం ఉండనున్నది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొను గోలు, తరలింపు విషయంలో రైతుకు మేలు చేసేలా ఉన్న క్షేత్రస్థాయిలో సమస్యలు పెరిగే అవకాశాలు ఉన్నాయన్న అభిప్రాయాలను కొనుగోలు దారులు వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం కుప్పలు ఇప్పటికే లారీలు రాక కొనుగోలు కేంద్రాల వద్దే ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి. ప్రస్తుతం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆన్‌లైన్ ట్రక్‌షీట్, జీపీఎస్ వాహనంలాంటి నిబంధనలతో ధాన్యం తరలించే విషయాల్లో జాప్యం నెలకొనే అవకాశం ఉన్నది. ఈవిషయంలో అధికారులు వీలైనంత తొందరగా ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా చూడాలని రైతులు కోరుతున్నారు. పది రోజులకు వడ్లు జోకుతుండ్రు దొడ్డు వడ్లకు కాం టా చేయబోమని చెప్పడంతో పదిరోజుల నుం చి కల్లంలోనే వడ్లను ఉంచి నం. ఇయ్యాల ఏదోరకంగా వైడ్లతే జోకుతున్నరు. దొడ్డు వడ్లు కొనమంటే సన్నరకం పండి స్తం, అది ముందుగాల్లనే చెప్పాలి గదా. జోకిన వడ్లను తొందరగా మిల్లులకు తరలిస్తే మంచిగుంటది. జమీల్, రైతు, కమ్మర్‌పల్లి కల్లాల వద్దే వడ్లు పేరుకు పోతున్నయి. వడ్లు జోకడం పూర్త యి వారం రోజు లు అవుతున్నా లారీలు రాక వడ్లన్నీ కల్లాలకే పరిమితమవుతున్నయి. సన్నవడ్ల పరిస్థితి ఈవిధంగా ఉంటే దొడ్డు వడ్లు ఇంకా కొనడం ప్రారంభించలేదు. ఇప్పటికైనా అధికారులు లారీలను పంపించి సన్న వడ్లు తరలించేలా, దొడ్డు వడ్లు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలి. రోహిణికార్తె సమీపిస్తుంది. వర్షాలు వస్తే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్న విషయాన్ని అధికారులు గుర్తించాలి.

# కొనుగోళ్లలో కొర్రీలు -రైతన్న దిగాలు

**పల్లె వెలుగు మే 1**



ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతన్నలు నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. సుమారు నెల రోజుల క్రితం నుంచే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పోసిన రైతులు కాంటా కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతన్నలు నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. సుమారు నెల రోజుల క్రితం నుంచే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశు లు పోసిన రైతులు కాంటా కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి. కాంగ్రెస్ సర్కార్ పలుచోట్ల ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోగా, ప్రారంభించిన చోట ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతుండటంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం అనేక కొర్రీలు పెడుతుండటంతో రైతులు దగా పడాల్సి వస్తున్నది. దీనికి తోడు వారం రోజులుగా అక్కడక్కడ కురుస్తున్న అకాల వర్షాలతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

# మధ్యాహ్న భోజన పథకం అనుభవాలు

**పల్లె వెలుగు మే 1**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఒక ఆహార కార్యక్రమం మాత్రమే కాదు. పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్‌కు దారులు వేసే ఒక బాధ్యతాయుతమైన పని ఇది. "ఆరోగ్యవంతమైన పిల్లలు శక్తివంతమైన దేశం" అనే లక్ష్యాన్ని సాధించడానికి ఈ పథకం కీలకం. ప్రతి పిల్లవాడు ఆకలి లేకుండా చదువుకునే పరిస్థితి కల్పించడం మన సమాజ బాధ్యత. పేదరికం కారణంగా బాలబాలికలు బడి మానివేయకూడదనే ఉద్దేశంతో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకం ఇది. ఇందులో అన్ని పని దినాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా భోజనం అందించబడుతుంది. బాలబాలికలను ఆకలి బాధ నుంచి దూరం చేయడం, పాఠశాలల్లో చేరే వారి సంఖ్యను, హాజరయ్యే వారి సంఖ్యను పెంచడం, పిల్లలలో సామాజిక సమ భావన పెంపొందించడం, పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం ఈ పథకం ముఖ్య లక్ష్యాలు. భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లల ఆరోగ్యం, విద్య ఎంతో ముఖ్యమైనవి. ముఖ్యంగా పేద, వెనుకబడిన వర్గాల పిల్లలు ఆకలి సమస్యతో బాధపడుతుంటారు. ఈ సమస్యను అధిగమించడానికి దేశంలో మొదటిసారిగా స్వాతంత్ర్యానికి ముందు మద్రాస్ (చెన్నై) సిటీ కార్పొరేషన్ 1925లో పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా భోజనం అందించడం మొదలుపెట్టింది. 1930లో పుదుచ్చేరిలో ఫ్రెంచ్ ప్రభుత్వం కూడా ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. తమిళనాడులో 1956వ సంవత్సరంలో కె కామరాజ్ నాడార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేద పిల్లలకు ప్రాథమిక పాఠశాలలో 200 రోజులపాటు మధ్యాహ్నం ఉచిత భోజనం ఇవ్వాలని నిర్ణయం తీసుకుని అమలుచేశారు. 1956–57 సంవత్సరాలలో ఈ పథకం ఆ రాష్ట్రంలో 1 నుండి 8 తరగతులు చదువుతున్న సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు విస్తరించారు. 1982లో ఎంజిఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఈ పథకాన్ని విస్తరింపచేసింది. ఆ తర్వాత గుజరాత్ (1984), కేరళ (1995) వంటి రాష్ట్రాలు ఈ పథకాన్ని అనుసరించాయి. ఈ మధ్యాహ్న భోజన పథకం 1995 ఆగస్టు 15న ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు ప్రభుత్వం ఎన్.పి–ఎన్.ఎస్.పి.ఇ (నేషనల్ ప్రోగ్రామ్ ఆఫ్ న్యూట్రిషనల్ సపోర్ట్ టు ప్రైమరీ ఎడ్యుకేషన్) పేరుతో కేంద్ర ప్రాయోజిత పథకంగా ముందుకొచ్చింది. 2001 నవంబర్ 28న సుప్రీంకోర్టు మార్గనిర్దేశంతో అన్ని రాష్ట్రాలలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించింది. అప్పటి నుండి పాఠశాలల్లో వండిన భోజనం అందించడం మొదలైంది. ఇదేదో పిల్లల మీద దయతో ప్రభుత్వాలు పెట్టే భోజనం కాదు. ఒక దేశం సంక్షేమ రాజ్యంగా నిరూపించుకోవాలంటే కచ్చితంగా పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని ఇచ్చి ప్రాథమిక విద్య పూర్తయ్యే వరకు బాధ్యత వహించాలి. అంత మాత్రానికే అది సంక్షేమరాజ్యం అవదని మనం గుర్తుపెట్టుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా 140కి పైగా దేశాలలో పాఠశాలల్లో



స్కూల్ లంచ్ ప్రోగ్రాం అమలు జరుగుతున్నది. అమెరికాలోఁడ : ప్రభుత్వ పాఠశాలల్లో, లాభాపేక్ష లేని ప్రైవేట్ పాఠశాలల్లో పోషకాహార, సమతుల్యమైన ఆహారాన్ని 30 మిలియన్ల మంది పిల్లలకు అందిస్తున్నారు. పేద, అల్పాదాయ పిల్లలకు ఉచితంగాను, మధ్య ఆదాయ కుటుంబాల పిల్లలకు సబ్సిడీ రేటుతో నేషనల్ స్కూల్ లంచ్ ప్రోగ్రాంను ఫెడరల్ సహాయ పథకం ద్వారా అందిస్తున్నారు. అల్పాదాయ వర్గాల పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. చైనాలోఁడ : పోషకాహార నిపుణులు సూచన ప్రకారం 37–40 మిలియన్ల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. ప్రతిరోజు ఒక విద్యార్థికి 4–5 యువాన్‌లు సబ్సిడీ ఇస్తుంది. భోజనంలో బియ్యం, మాంసం, కూరగాయలు, సూప్ ఉంటాయి. పర్యవేక్షణ, ఖర్చుల తనిఖీ స్థానిక విద్యాశాఖ చూస్తుంది. జపాన్‌లోఁడ : స్కూల్ లంచ్‌లో అందరి పిల్లలకు సమానంగా ఆరోగ్యకరమైన భోజనం అందిస్తుంది. విద్యార్థులకు కూడా భోజనం పంపిణీలో పాల్గొంటారు. జపాన్ ప్రభుత్వం పోషకాహారం శిక్షణ (ఫుడ్ ఎడ్యుకేషన్) పైనా దృష్టి పెడతుంది. బ్రిటన్‌లోఁడ : అర్హులైన పేద కుటుంబాల పిల్లలందరికీ 'ఫ్రీ స్కూల్ మీల్స్' పేరుతో ప్రత్యేకమైన భోజనం అందించబడుతుంది. ఈ దేశంలో పోషక ప్రమాణాలను తప్పనిసరిగా అమలు చేస్తున్నారు. ఫిన్లాండ్‌లోఁడ : ప్రపంచంలో మొదటిసారిగా విద్యార్థులందరికీ ఉచిత భోజనం (యూనివర్సల్ ఫ్రీ స్కూల్ మీల్స్) ఫిన్లాండ్ లోనే ఇవ్వబడింది. పోషకాహారం అందించడం అనేది పిల్లల్లో సమానత్వం లక్ష్యంగా ఉంది. ఇక్కడ సలాడ్, బ్రెడ్, ప్రోటీన్ ఫుడ్ ఇస్తుంటారు. బ్రెజిల్‌లోఁడ : నేషనల్ స్కూల్ ఫీడింగ్ ప్రోగ్రామ్ ప్రపంచంలో అత్యంత విజయవంతమైన పథకాలలో ఒకటి. స్థానిక రైతుల నుండి ఆహారం కొనుగోలు చేసి పిల్లలకు వండి పెడతారు. ఈ దేశంలో పోషకాహారం, స్థానిక వ్యవసాయ అభివృద్ధి ముఖ్య లక్ష్యాలుగా ఉన్నాయి. భారత్‌లోఁడ : భారతదేశంలో ఈ మధ్యాహ్న భోజన పథకం 11.8 మిలియన్ల విద్యార్థులకు అందజేస్తూ ప్రపంచంలోనే అతి పెద్ద పథకంగా పేరు గాంచింది. ఈ పథకం అభివృద్ధి చెందిన దేశాలలో నాణ్యమైన పోషకాహారం అందివ్వడంగాను, అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆకలి నివారణ, విద్యా ప్రోత్సాహకంగాను నిలుస్తున్నది. పేద పిల్లల ఆకలి, పౌష్టికాహార లోపం తగ్గుతూ ప్రతి విద్యార్థికి కనీస కేలరీలు, ప్రోటీన్లు, విటమిన్లు అందడం వలన ఆరోగ్యం, ఎత్తు, బరువు బాగా అభివృద్ధి చెందింది. మధ్యాహ్న భోజనం తీసుకునే పిల్లల్లో ఎముకలు బలంగా మారడం, బరువు పెరగడం, హిమోగ్లోబిన్ విలువలు మెరుగవడం, వ్యాధి బారినపడే అవకాశాలు తగ్గడం పలు అధ్యయనాలు తేటతెల్లం చేశాయి. పాఠశాలల్లో చేరిక, హాజరు శాతం పెరిగాయి. ముఖ్యంగా గ్రామీణ పేద కుటుంబాలు తమ పిల్లల్ని బడికి పంపడం సాధారణం అయ్యింది.

పాఠశాల మధ్యలో చదువు వొదిలే డ్రాపౌట్ రేటు తగ్గడం, పిల్లలు ఎక్కువ కాలం పాటు చదువు కొనసాగించగలగడం ప్రధానమైన మార్పుగా చెప్పుకోవచ్చు. ఆకలితో ఉన్న పిల్లాడు క్లాసుల్లో ఏకాగ్రతతో, ఓపికగా వినలేడు. మధ్యాహ్న భోజనం అమలు తర్వాత పిల్లలు క్లాసులలో చురుకుగా, స్పందించే విద్యార్థులుగా మారుతున్నారని కొన్ని అధ్యయనాలు తెలుపుతున్నాయి. వివిధ కులాలు, మతాలు, భిన్న ఆర్థిక స్థితుల పిల్లలు కలసి ఒకే దగ్గర భోజనం చేయడం వలన సామాజిక సమానత్వ భావన, సహభావము పెరగడం కనిపిస్తుంది. విద్యార్థుల బహుముఖ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్న మధ్యాహ్న భోజనంపై కొంతమంది పెద్దలు అని చెప్పుకుని ప్రజల మీద బతికేవారు లేనిపోని రాద్ధాంతం చేస్తూ పేద పిల్లలు తింటున్న తిండిపై కూడా విషం కక్కడం దుర్మార్గం. ఈ పథకాన్ని ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో అమలు చేస్తున్నారు. ఇదేదో మన దేశంలోనో, మన రాష్ట్రంలోనో ప్రభుత్వాలు అమలు చేస్తున్నట్టుగా–దానికయ్యే డబ్బు ప్రభుత్వాలు ఎక్కడినుండి తెస్తాయని ఆందోళన చెందడం, వారికి తెలియకపోవడమా? కానే కాదు. ప్రభుత్వాల ప్రాపకాల కోసం అని అర్థం చేసుకోవచ్చు. అగ్రకుల అహంకారం కూడా మిళితమై వుంటుంది. ప్రభుత్వాలు కూడా ఇటీవల కాలంలో మధ్యాహ్న భోజన పథకాన్ని నీరుగార్చే ప్రయత్నాలు మొదలు పెడుతున్నట్టు అనిపిస్తుంది. అయితే గ్రామ మహిళా సంఘాల ద్వారా స్థానికంగా దొరికే కూరగాయలు, ఆకుకూరలు ప్రభుత్వం అందిస్తున్న గుడ్లు, నాణ్యమైన బియ్యంతో మధ్యాహ్నం భోజనాన్ని వండి వేడివేడిగా విద్యార్థులకు అందిస్తున్నారు. ఉపాధ్యాయులు కూడా ఎంత పని ఒత్తిడి ఉన్నప్పటికీ తమ దగ్గర చదువుతున్న పిల్లలకు కడుపు నిండా భోజనం పెట్టడం కోసం వారు కూడా అదనంగా శ్రమ తీసుకుని, బాధ్యతగా నిర్వహణలో పాలుపంచుకుంటున్నారు. మెస్ బిల్లులు సకాలంలో రాకపోవడం, నిర్వాహకుల జీతాలు తక్కువగా ఉండడం లాంటి ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీ పిల్లలకు మంచి భోజనం అందించాలని సత్సంకల్పంతో నిర్వాహకులు ఈ పథకాన్ని విజయవంతంగా నడిపిస్తున్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం కేంద్రీకృత వంటశాలల పేరుతో విద్యార్థులకు అందించే భోజనాన్నిడకొన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలని చూస్తున్నది. ఇది అత్యంత దురదృష్టకరం. గతంలో కూడా స్వచ్ఛంద సంస్థలకు విద్యార్థుల భోజనాన్ని అప్పగించడం వలన కొన్ని స్కూళ్లకు సకాలంలో భోజనాలు రాకపోవడం, ఉదయాన్నే ఎప్పుడో చేసిన వంటకాలు భోజన సమయానికి చల్లబడి గట్టిపడటం, కొన్ని ఆహార పదార్థాలు చెడువాసన రావడం ఉండేది. అలాంటి రోజుల్లో పిల్లలంతా పస్తులుండేవారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకోకుండా మరలా ఇప్పుడు అలాంటి సంస్థలకు పిల్లల మధ్యాహ్న భోజనాన్ని అప్పజెప్పాలని చూస్తున్నారు. ఇది సరికాదు. ప్రభుత్వం వెంటనే అలాంటి ఆలోచనను విరమించుకోవాలి. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు మెస్ బిల్లులు సకాలంలో చెల్లించాలి, పెరిగిన ధరల దృష్ట్యా విద్యార్థి మెస్ చార్జీలు పెంచాలి. కుక్, హెల్పర్ల వేతనాలు కూడా పెంచాలి. అప్పుడు ఈ పథకం ఇంకా విజయవంతంగా అమలు జరుగుతుంది. కావున ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచించాలి.

# ఉమ్మడి జిల్లాలో పలువురు మున్సిపల్ కమిషనర్ల బదిలీ

**కామారెడ్డి, మే 1 :**



జిల్లాలో పలువురు మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేశారు. ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పలువురు మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేశారు. ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. నిజామాబాద్ జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌గా పని చేస్తున్న రవిబాబు నిర్మల్ జిల్లా మున్సిపల్ కమిషనర్‌గా నియామకమయ్యారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న శ్రీహరి రాజును ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న జగ్జీవన్ ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా నియామకమయ్యారు. శంషాబాద్ జీహెచ్ఎంసీ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న టి.పర్వతాలు కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా రానున్నారు. ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న గజానంద్ భీమ్‌గల్ మున్సిపాలిటీ కమిషనర్‌గా నియామకమయ్యారు. మెదక్ జిల్లా విద్యాధికారిగా కామారెడ్డి డీఈవో రాజుకు బాధ్యతలు మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారిగా రాజును నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు డీఈవోగా విధులు నిర్వహించిన విజయ గురువారం ఉద్యోగ విరమణ చేశారు. దీంతో ఆమె స్థానంలో కామారెడ్డి విద్యాశాఖ అధికారిగా పని చేస్తున్న రాజకు మెదక్ జిల్లా విద్యాశాఖాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# కాంటా కోసం పడిగాపులు



**పల్లె వెలుగు మే 1**

మహ్మద్‌నగర్ మండలంలోని సింగీతం గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేశారు. కానీ ధాన్యాన్ని కాంటా చేయడం మరిచారు. గ్రామంలో ఇటీవల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడంతో రైతులు సంతోషించారు. సింగీతంలో ప్రారంభించని కొనుగోళ్లు 20 రోజులుగా రైతన్నల ఎదురుచూపులు ఆందోళనకు గురిచేస్తున్న అకాల వర్షాలు పట్టించుకోని సంబంధిత అధికారులు జొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై స్పష్టత కరువు నిజాంసాగర్, ఏప్రిల్ 30: మహ్మద్‌నగర్ మండలంలోని సింగీతం గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేశారు. కానీ ధాన్యాన్ని కాంటా చేయడం మరిచారు. గ్రామంలో ఇటీవల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడంతో రైతులు సంతోషించారు. సుమారు 20 రోజుల క్రితం కేంద్రానికి ధాన్యం తీసుకురాగా, ఇప్పటివరకూ కాంటా చేయకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ కేంద్రం వద్ద పంట నూర్పిళ్లు చేపట్టారు. ప్రభుత్వం విధించిన తేమ ప్రకారం ధాన్యం సిద్ధం చేశారు. తీరా కాంటా ఎప్పుడు ప్రారంభిస్తారని రైతులు అడిగితే రేపుమాపు అంటూ నిర్వాహకులు చెప్పడంతో ఎదురుచూపులు తప్పడంలేదు. 20 రోజులుగా రైతులు ఉదయం, రాత్రి కొనుగోలు కేంద్రం వద్దే పడిగాపులు కాస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిలో వాతావరణంలో ఒక్కోసారి మార్పులు సంభవిస్తున్నాయి. ఎప్పుడు వర్షం కురుస్తుందోనని ఆందోళన చెందుతున్న రైతన్నలు వెంటనే కాంటా ప్రారంభించాలని కోరుతున్నారు. జొన్న కొనుగోలు కేంద్రం జాడ కరువు ధాన్యం కొనుగోలు కేంద్రానికే జొన్నను సైతం రైతులు పెద్ద మొత్తంలో తీసుకువచ్చారు. ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు కొనుగోలు చేస్తామన్న ఆదేశాలు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అసలు జొన్నలు కొనుగోలు చేస్తుం దా లేదా అనే దానిపై స్పష్టత కరువైంది. వెంటనే జొన్న కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 20 రోజులుగా ఎదురుచూస్తున్నాం..కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి 20 రోజులు దాటిపోయింది. ఇప్పటికీ తూకాలు ప్రారంభం కాలేదు. నాకున్న ఆరెకరాల్లో మూడెకరాల్లో జొన్న, మరో మూడెకరాల్లో వరి సాగుచేసిన. వడ్లను తీసుకువచ్చినా ఇప్పటివరకు కాంటా చేయలేదు. జొన్న కొనుగోలు కేంద్రం ఎప్పుడు ప్రారంభిస్తారో ఇప్పటివరకూ స్పష్టత లేదు. ఇప్పటి వరకు గన్నీ బస్తాలు ఇవ్వలేదు.–దుర్గయ్య, రైతు, సింగీతం సాయంత్రమైందంటే భయమేస్తోంది. కొనుగోలు కేంద్రానికి 20 రోజుల క్రితం వడ్లను తీసుకువచ్చిన. ఇప్పటి వరకు తూకాల గురించి ఎలాంటి చర్చ లేదు. ప్రతిరోజూ సాయంత్రం అయిందంటే చాలు వర్షం కురుస్తుందేమోనని భయం ఉంటుంది. ఇప్పటికైనా నిర్వాహకులు తూకాలు వెంటనే ప్రారంభించాలి. నిత్యం ఇక్కడే పడిగాపులు కాయాల్సి వస్తున్నది.

# సేంద్రియ విధానం ఎంతో మేలు -రుద్రూర్ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు రైతులు

**కోటగిరి, పల్లె వెలుగు మే 1**

రైతులు సేంద్రియ పద్ధతిలో పంటలు సాగు చేయడంతో ఆరోగ్యకరమైన పంటల దిగుబడితోపాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వ్యవసాయ పరిశోధన స్థానం రుద్రూర్ శాస్త్రవేత్తలు కృష్ణ చైతన్య, మంజు భార్గవి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏప్రిల్ 30 నుండి మే 23 వరకు నిర్వహించే రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పోతంగల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో రైతులతో సమావేశం



నిర్వహించి పంటల సాగు సస్యరక్షణ పై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు కృష్ణ చైతన్య, మంజు భార్గవి మాట్లాడుతూ వ్యవసాయంలో అధిక దిగుబడులు పొందడానికి రసాయనాలు అధికంగా లేదా తప్పుగా వాడితే నేల ఆరోగ్యం పర్యావరణం మరియు మన ఆరోగ్యం పై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉందన్నారు. పంట అవసరాలు, నేలలోని పోషకాల స్థాయి కీటకాల ప్రబలత వంటి అంశాలను పరిగణశీలోకి తీసుకొని సరైన మోతాదు సరైన సమయంలో సరైన విధానంలో ఎరువులు మరియు రసాయనాలు వాడాలని సూచించారు. భూసార పరీక్ష ఆధారంగా ఎరువులను వాడాలన్నారు. కీటకాలు తెగుళ్లు ఉన్నప్పుడే మందులు వాడాలని సిఫారసు చేసిన మోతాదులోనే కీటక నాశకాలు వాడాలని సూచించారు. రసాయనాలు, ఎరువులను సమంజసంగా ఉపయోగించడం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందడమే కాకుండా భూమి ఆరోగ్యాన్ని మరియు ప్రకృతి వనరులను కూడా సంరక్షించుకోవచ్చని సూచించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com